జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 29 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 113 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ద్వాదశి - 22:25:07 వరకు నక్షత్రంవిశాఖ - 19:16:51 వరకు కరణంబవ - 09:17:01 వరకు, బాలవ - 22:25:07 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధ - 11:38:20 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సంక్షోభ సమయంలో నా మాట విని పాటించారు

### దేశ ప్రజలకు ధన్యవాదాలు: మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

అంతర్జాతీయంగా తలెత్తిన సంక్షోభ సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించిన దేశ ప్రజలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. కష్టకాలంలో భారత ప్రజలు ఐక్యంగా దేశ

మిగతా1 2లో..

## కేతన్ హత్య కేసులో కొత్త ట్విస్టులు..

### సీన్ రీక్రియేషన్‌లో బయటపడిన నిజాలు!

పుణెకు చెందిన 26 ఏళ్ల వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ జూన్ 18న లోహగఢ్ కోట దగ్గర కొండపై నుంచి పడి మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మొదట్లో అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంగా భావించిన ఈ సంఘటన తర్వాత హత్య అని తెలిసింది. కాబోయే భార్య సియా గోయల్, ఆమె ప్రియుడు చేతన్ చౌదరి కుట్ర పన్ని హత్య చేశారని పోలీసులు తేల్చారు. ఇద్దరూ జూన్ 23న అరెస్టు

మిగతా 2లో..

త్వరలో కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే మంత్రివర్గంలో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు తెలిపాయి. ఈనెల 23న ప్రధాని నరేంద్రమోదీ, 25న హోం మంత్రి అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపదిముర్ముతో సమావేశం కావడంతో కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై ఊహాగానాలు జోరందుకున్నాయి. అవి మర్యాదపూర్వక భేటీలు అని చెబుతున్నప్పటికీ మంత్రివర్గ మార్పులపై చర్చ జరిగినట్లు భావిస్తున్నారు. సాధారణంగా జులై మూడోవారంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమవుతాయి. దీంతో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ కూడా జులైలో జరిగే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ ఆధారంగా కేబినెట్ విస్తరణ తేదీని ఖరారు చేయనున్నారు.







# త్వరలో కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ..

## మంత్రివర్గంలో మిత్రపక్షాలకు పెద్దపీట..

## కేబినెట్ పునర్ వ్యవస్థీకరణపై ఉత్కంఠ!

కేంద్ర మంత్రిమండలిలో భారీగా మార్పులు చేర్పులు జరగబోతున్నాయని కొన్ని రోజుల నుంచి వినిపిస్తోంది. చివరి క్షణం వరకూ ఏ విషయం బయటకు రాకుండా మోదీ ప్రభుత్వం జాగ్రత్త పడుతోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గమనిస్తే.. ఈ వర్షాకాల సమావేశాల్లోపే కేంద్ర క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణ జరగవచ్చని తెలుస్తోంది. ఖాళీ అయిన శాఖలతో పాటు త్వరలో ఖాళీ కాబోయే స్థానాల్లో కొత్త వారికి బాధ్యతలు అప్పగించడంపై చర్చ జరుగుతోంది. ఈ మంత్రివర్గ విస్తరణలో తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ) పార్టీల నుంచి చీలిక వర్గాల నుంచి బీజేపీకి మద్దతు ఇస్తున్న ఎంపీలకు ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల నుంచి కేంద్ర కేబినెట్‌లో అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు సైతం మంత్రి పదవి దక్కుతుందని కొందరు ఎంపీలు ఆశగా ఎదురుచూస్తున్నారు.పశ్చిమ బెంగాల్ నుంచి కొందరు ఎంపీలను కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకోనుండగా,

మిగతా 12లో..

# మూసీ ప్రక్షాళన ఆగేదే లేదు!

- కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన మూడేళ్లకే కూలింది
- కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు బహిష్కరించారు
- 30 నెలలలో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- 1.56 లక్షల కోట్ల రైతు రుణాలను అందించాం
- రాష్ట్రంలో 2034 వరకు ఎగిరేది కాంగ్రెస్ జెండాయే
- నల్గొండలో సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు
- నల్గొండలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన..
- రూ.13,000 కోట్లతో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన



పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. నల్గొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే పదవులు అనుభవించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 నెలల్లోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చి, రూ. 1.56 లక్షల కోట్ల రైతు రుణాలను అందించి సరికొత్త చరిత్ర సృష్టించిందని చెప్పుకొచ్చారు. పదేళ్ల పాటు అధికార పదవులు అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని

**తెలంగాణలో 2034 వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లాంటి వ్యక్తి తెలంగాణకు అవసరం లేదని.. వారు మళ్లీ వస్తే ఏమవుతుందో ప్రజలకు తెలుసన్నారు. వేలకోట్లు దోచుకున్న వారు తెలంగాణకు అవసరమా అని.. 2034 వరకు తెలంగాణలో 3 రంగుల జెండా ఎగురుతుందని స్పష్టం చేశారు.**

నిలువునా దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వందలాది మంది అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబమే అనుభవించిందని విమర్శించారు. నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం.. స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఈ కామెంట్లు చేశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ హయాంలో జరిగిన

మిగతా 2లో..

# ఆగని యుద్ధం

## దోహాలో మరోసారి చర్చలకు సిద్ధం

- అమెరికా, ఇరాన్ మధ్య సయోధ్యకు రెడీ
- చర్చల్లో హర్మూజ్ జలసంధిపై దృష్టి
- మరోసారి పశ్చిమాసియాలో పరిస్థితులు
- అమెరికా దాడులకు ప్రతీకార చర్యలు
- హర్మూజ్‌లో నౌకలపై ఇరాన్ దాడులు



అమెరికా- ఇరాన్ మధ్య కొద్దిరోజులుగా ఉద్రిక్తతలు, పరస్పర దాడులతో పశ్చిసిమాసియాలో యుద్ధ వాతావరణాన్ని తలపించింది. అయితే, తాజాగా ఇరు దేశాలు పరస్పర దాడులను నిలిపివేయడానికి అంగీకరించాయి. దీంతో తాత్కాలిక ఊరట లభించింది. అలాగే, ఇరుదేశాల మధ్య దెబ్బతిన్న శాంతి ఒప్పందాన్ని పునరుద్ధరించేందుకు మంగళవారం ఖతార్ రాజధాని దోహాలో ఉన్నతస్థాయి చర్చలు జరపాలని ఇరుపక్షాలు నిర్ణయించాయి. కీలకమైన హర్మూజ్‌లో నౌకల రాకపోకలపై సాంకేతిక చర్చలు కొనసాగుతున్నందున, ప్రస్తుతానికి ఎలాంటి సైనిక చర్యలు చేపట్టకూడదని ఇరుదేశాలు ఒక అంగీకారానికి వచ్చినట్లు ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ 'అక్సియోస్' వెల్లడించింది. అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రాత్మక తాత్కాలిక శాంతి ఒప్పందం కుదిరిన సరిగ్గా

మిగతా 2లో..



## ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం..

తూర్పు ఆఫ్రికా ద్వీపదేశమైన సీషెల్స్‌లో పర్యటిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆదివారం స్టేట్ హౌస్‌లో ఘనంగా గౌరవ వందనం సమర్పించారు. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఆయన అక్కడికి చేరుకున్నారు. సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆహ్వానం మేరకు ఇరు దేశాల మధ్య దశాబ్దాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిరాభివృద్ధి రంగాలలో ప్రధాని మోదీ చూపిన నాయకత్వ పటిమకు గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' తో ఆయనను గౌరవించింది. ప్రధాని మోదీ గ్రీన్ విజన్‌కు, పర్యావరణ అనుకూల వృద్ధికి దక్కిన అంతర్జాతీయ గౌరవాలలో ఇది సరికొత్తది.




# బెంగాల్ తరహాలో పోరాటానికి అందరూ సిద్ధం కండి

- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం.
- ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజాపోరాటమే
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పిలుపు
- ఏక్ భారత్-శ్రేష్ఠ్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రజాపోరాటాలు చేయాలని నాయకులు, కార్యకర్తలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణలోనూ రిపీట్ కావాలని ఆకాంక్షించారు. పశ్చిమ బెంగాల్‌లో కార్యకర్తల అలుపెరగని కృషితోనే బీజేపీ అక్కడ ఘనవిజయాలు సాధించిందని, అదే స్ఫూర్తితో తెలంగాణలోనూ పోరాడి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏక్ భారత్-శ్రేష్ఠ్ భారత్ లక్ష్యంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఆయన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, నాగర్‌కర్నూలు, వనపర్తి జిల్లాల బీజేపీ నూతన కార్యాలయాలను వర్చువల్ విధానంలో

మిగతా 2లో..





## భారీ ఉగ్రకుట్ర భగ్నం

ముంబయి నగరంలో భారీ మారణహోమం తప్పింది. మొహర్రం ఊరేగింపులో వేలాది మంది ప్రాణాలు తీసేందుకు ఓ ఉన్మాది పన్నిన భయంకరమైన కుట్రను పోలీసులు, వాలంటీర్లు సకాలంలో భగ్నం చేశారు. ఇమ్యూనిటీ బూస్టర్లు, పెయిన్ కిల్లర్స్ పేరుతో ప్రజలకు 'జింక్ ఫాస్ఫైడ్' అనే అత్యంత ప్రమాదకరమైన విషాన్ని క్యాప్సూల్స్‌లో నింపి పంపిణీ చేశాడు ఓ దుర్మార్గుడు. ఈ మందులు మింగి

మిగతా 2లో..

## డబ్బు పంపకాల గొడవతోనే బయటపడ్డ కుట్ర!

అయోధ్య రామాలయంలో కానుకల చోరీ కేసు దేశ వ్యాప్తంగా హిందువులను ఆందోళనకు గురిచేసింది. ప్రాథమిక దర్యాప్తు వివరాల ప్రకారం.. సిట్ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. టిన్నూ యాదవ్, అతని నెట్‌వర్క్‌కు చెందిన 30 మందికి పైగా వ్యక్తులు పోలీసు, సిట్ నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. అయోధ్య రామ మందిరానికి వచ్చిన కానుకల పంపకాల విషయంలో వారి మధ్య తలెత్తిన పరస్పర వివాదం తర్వాతే ఈ మొత్తం వ్యవహారం బయటపడిందని సిట్ అధికారులు నివేదికలో

మిగతా 2లో..



# సంపాదకీయం

## ప్రజల్లో ప్రశ్నించే తత్వం చచ్చిపోయిందా?

దృశ్యం సినిమాలో హీరో ఓ వ్యక్తిని చంపి మాయం చేస్తాడు. పోలీస్ అధికారి కొడుకైన అతడి ఆచూకీ కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా పట్టుకోలేక పోతారు. శవాన్నా మాయం చేసినా గుర్తించలేక పోతారు. ఆధారాలు లేకుండా చంపేసి, పోలీస్ స్టేషన్‌లోనే పాతిపెట్టినా కనిపెట్టలేక పోతారు. ఇప్పుడు అచ్చంగా ఇలాంటి కథే ఒకటి విజయవాడలో చోటుచేసుకుంది. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ జరిగి దాదాపు నెలదాటినా ఆచూకీ కనిపెట్టడం లేదు. ఎందుకంటే మాయమైన వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. అందులోనూ ఓ సామాన్యుడు. ఘనత వహించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది. జగన్ హయాంలోనూ ఓ డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపారు. పిల్లలు మాయం అయ్యారు. పట్టించుకోలేదు. ఇకపోతే సాయికృష్ణ ఏమయ్యాడో అన్న సందర్భంలోనే తునిలో జ్ఞానేశ్వరి అనే ఓ చిన్నారి కూడా మాయం అయ్యింది. ఇప్పటికీ ఆమె ఆచూకీ కనుక్కోలేక పోయారు. నిజంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రజలు స్పందించడం లేదు. మనుషులు చస్తున్నా, మాయం అవుతున్నా సమాజాం ఎందుకో నిస్తేజంగా మారిపోయింది. హక్కుల గురించి మాట్లాడే నేతల నోళ్లు మూతపడ్డాయి. ఆందోళన చేసేవారు కనిపించడం లేదు. ఎర్రజెండాల వాళ్లకు ఏమయ్యిందో కనిపించడం లేదు. పౌరహక్కుల కోసం అంటూ మాట్లాడే వారు మాయం అయ్యారు. అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు ప్రశ్నించే శక్తని కోల్పోయారు. ఈ మధ్యే పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వారు కూడా ఎక్కడా కిమ్మనడం లేదు. కొందరు ఆ మధ్య హైదరాబాద్ లో తామంతా కాక్రోచ్ అంటూ బయలుదేరారు. విజయవాడలో కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ సిట్ చెప్పినా సాయికృష్ణణ వ్యవహారం గురంచి ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. రాజకీయ లబ్ది కోసం వైకాపా నేతలు మాట్లాడినా అది ప ఎద్దగా ప్రభావం చూపడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాయికృష్ణ అనే వ్యక్తి ఇప్పటికీ కనిపించడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని కొట్టి చంపేశారు. చంపితే శవాన్ని ఇవ్వాలి. కానీ శవాన్ని ఇవ్వలేదు. మాయం చేశారు. కాల్చేశారా పాతరేశారా లేక కృష్ణానదిలో ఉన్న మొసళ్లకు ఆహారంగా వేశారా అన్ని తెలియదు. సిట్ మాత్రం కస్టోడియల్ డెత్ అంటూ కోర్టుకు నివేదించింది. అయితే మరి శవం ఏమయ్యిందనేదే ప్రశ్న. వియజవాడలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో, తన కుమారుడు సాయి కృష్ణ చనిపోయాడని ధృవీకరిస్తూ సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న అతని తల్లి విజయలక్ష్మి సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టుకెళ్లినట్లు గుర్తించిన ఆమె సాయి కృష్ణ ఎక్కడున్నాడనే ప్రశ్నలకు తెరదించుతూ అతను చనిపోయడని తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ధృవీకరించినట్టు తెలస్తోంది. సిఐ నాగరాజు తన కుమారుడిని తన కళ్ళెదుటే కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెల మొదటి వారంలో సాయికృష్ణను పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్‌తో కృష్ణలంక, మాచవరం పోలీసు స్టేషన్లో తీసుకొని వచ్చారని.. కృష్ణలంక స్టేషన్‌కు తెచ్చాకా సిఐ నాగరాజు తన కోడుకుని చంపేస్తాం దండ రెడీ చేసుకో అన్నారని ఆమె చెప్పుకొచ్చింది. అయితే సిఐ నాగరాజు సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచలేదని.. సాయి కృష్ణను అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టారని ఆమె ఆరోపించింది. సిఐ నాగరాజు కొట్టిన దెబ్బలకు సాయి కృష్ణ చనిపోయాడని.. లాకప్ లో సాయి కృష్ణను కొట్టినప్పుడు అరుపులు కేకలు తాను విన్నానని ఆమె చెప్పుకొచ్చింది. తన కొడుకుని తనతో పంపమని అడిగితే.. తనపై సీఐ నాగరాజు గట్టిగా అరిచాడని ఆమె ఆరోపించింది. దీంతో ఏం చేయాలో తోచక తన చెల్లెలు ద్వారా హై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని.. సాయి కృష్ణ చనిపోయాడనే విషయం ఇబ్బందవుతుందని తన కుమారుడు శవాన్ని నామరూపాలు లేకుండా తగలబెట్టారని కూడా విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. సాయి కృష్ణను చంపి ఆధారాలు లేకుండా చేసిన సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేసింది. విజయలక్ష్మీ ఫిర్యాదు ఆధారంగా సిఐ నాగరాజుపై అక్రమంగా నిర్బంధించడం, ఆధారాలు ధ్వంసం చేయడం,హత్య చేసిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు సాయికృష్ణ కస్టోడియల్ డెత్ చెందాడంటూ కోర్టుకు నివేదించారు. ఈ కేసు ప్రత్యేక విచారణ బృందం అధికారులు, నిందితుడైన సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్టును విజయవాడ రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, ఆపై ఆధారాలు దొరకకుండా శవాన్ని తగలబెట్టి మాయం చేయడం వంటి విషయాలను సిట్ నిర్ధారించింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లే సాయికృష్ణ చనిపోయాడని, ఆ తరువాత మృతదేహాన్ని సీఐ నాగరాజు వేరే చోటుకు తరలించి దహనం చేశారని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. డిజిటల్ సాక్ష్యాలను సైతం మాయం చేయడంతో పాటు విచారణలోనూ సహకరించలేదని సిట్ కోర్టుకు తెలిపింది. నిజంగా ఇంత జరిగినా సిఎం చంద్రాబు పెద్దగా స్పందించలేదు. సిట్ వేసి మిన్నకున్నారు. ఓ మహిళ హోంమంత్రిగా ఉన్నా ఓ తల్లికి న్యాయం జరగలేదు. సాయికృష్ణ రౌడీషీటర్ అయితే, కేసులు పెట్టి బొక్కలో తోయాలి. కానీ ఉగ్రవాదిని చంపినట్లు చంపేశారు. తగులబెట్టేశారు. ఆధారాలు మాయం చేశారు. ఇంత జరుగుతున్నా, పోరాటాల గడ్డ బెజవాడ కిమ్మనడం లేదు. ఎర్రజెండా పార్టీల నోళ్లు మూతలు పడ్డాయి. దీనిని ఓ కేసుగా పెద్దగా ఎవ్వరూ పరిగణించడం లేదని తేలింది. దీంతో ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నరో కూటమి పెద్దలు చెప్పాలి. ఓ వ్యక్తి కస్టోడియల్ డెత్ ఇప్పుడు సామాన్య వార్తగా మారడం విషాదం.

## భారీ ఉగ్రకుట్ర భగ్నం

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 11 మంది అస్వస్థతకు గురయ్యారు. పక్కా ప్లాన్‌తో 15 వేల మందిని చంపాలనుకున్నానని నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించడం కలకలం రేపుతోంది. ముంబయిలోని బైకుల్లా, రే రోడ్ ప్రాంతంలోని రెహ్మతాబాద్ శ్మశానవాటిక సమీపంలో శుక్రవారం మొహర్రం ఆషూరా ఊరేగింపు జరిగింది. వేలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రద్దీని ఆసరాగా చేసుకున్న ఫయాజ్ ప్రేమ్‌జీ అనే వ్యక్తి, ప్రజల మధ్యకు చేరి ఉచితంగా మందులు పంపిణీ చేయడం మొదలుపెట్టాడు. పెయిన్ కిల్లర్స్ అని, రోగనిరోధక శక్తిని పెంచుతాయని నమ్మబలుకుతూ క్యాప్సుల్స్ ఇచ్చాడు. ఆ మాత్రలు వేసుకున్న 11 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అందులో సల్మాన్ సయ్యద్ అనే వ్యక్తికి తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారంతా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. నిందితుడి తీరుపై అనుమానం వచ్చిన ముగ్గురు మహిళా వాలంటీర్లు, అతన్ని అడ్డుకున్నారు. అతను పంచుతున్న ఒక క్యాప్సూల్ తెరిచి చూడగా అందులో అనుమానాస్పద పౌడర్ కనిపించింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతిపెద్ద



ప్రాణనష్టం తప్పింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు లౌడ్ స్పీకర్ల ద్వారా ఎవరూ ఆ మందులు వేసుకోవద్దని అనౌన్స్‌మెంట్ చేశారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా దిమ్మతిరిగే నిజాలు వెలుగుచూశాయి. ఫయాజ్ పంపిణీ చేస్తున్నది మందులు కాదు, అత్యంత ప్రమాదకరమైన 'జింక్ ఫాస్పైడ్'. సాధారణంగా దీనిని ఎలుకల మందులో ఉపయోగిస్తారు. నిందితుడి వద్ద ఉన్న దాదాపు 14,900 క్యాప్సూల్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితుడు ఆన్‌లైన్‌లో 50 కిలోల జింక్ ఫాస్పైడ్, 30 వేల ఖాళీ క్యాప్సూల్స్ ఆర్డర్ చేసి, వాటిలో ఈ విషాన్ని స్వయంగా నింపినట్లు పోలీసులు గుర్తించారు.తాను కనీసం 15 వేల మందిని చంపాలనుకున్నానంటూ నిందితుడు ఫయాజ్ పోలీసుల విచారణలో అంగీకరించడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఫయాజ్ ఓ బీబీఏ గ్రాడ్యుయేట్. అతనికి గతంలో ఇరాన్, ఇరాక్ దేశాలకు వెళ్లిన ట్రావెల్ హిస్టరీ ఉండటంతో దర్యాప్తు సంస్థలు అప్రమత్తమయ్యాయి. దీని వెనుక ఏదైనా ఉగ్రవాద సంస్థల హస్తం ఉందా? ఈ కుట్రకు మాస్టర్ మైండ్ ఎవరు? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బైకుల్లా పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 123 ప్రకారం ఉద్దేశపూర్వకంగా విషం ఇచ్చి హాని కలిగించడం కింద కేసు నమోదు చేశారు. కోర్టు అతనికి రెండు రోజుల పోలీస్ కస్టడీ విధించింది.

# మూసీ ప్రక్షాళన ఆగేదే లేదు!

మొదటిపేజీ తరువాయి..

అవినీతి, ఫోన్ ట్యాపింగ్ అక్రమాలు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ విజయాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు.పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు ఫామ్‌హౌస్‌లు కట్టుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారు తప్ప.. పేదవాడికి సొంత ఇల్లు కట్టించాలనే ఆలోచన చేయలేదని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. "ఈరోజు గ్రామగ్రామాన అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తుంటే బీఆర్ఎస్ నాయకులకు కడుపు మండుతోంది" అని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 30 నెలల కాలంలోనే రైతుల ఖాతాల్లో రూ.1.56 లక్షల కోట్లు జమ చేశామని, ఏడాదికి రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తూ పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నామని వివరించారు. కేంద్రం నుంచి యూరియా సరఫరాలో సహాయ నిరాకరణ ఎదురైనా.. తాము కష్టపడి తెప్పించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. అందుకే నేడు ధాన్యపు దిగుబడిలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని గర్వంగా ప్రకటించారు.యువతకు ఉపాధి కల్పనలో తమ ప్రభుత్వం సరికొత్త రికార్డు సృష్టించిందని సీఎం తెలిపారు. కేవలం 30 నెలల స్వల్ప వ్యవధిలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేసి చరిత్ర సృష్టించామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టామని, తాము చూపిన ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ జనగణనతో పాటు కులగణన చేయడానికి అంగీకరించిందని గుర్తు చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో నల్గొండ జిల్లా పోషించిన పాత్ర అద్వితీయమైనదన్న సీఎం.. నాడు కొండా లక్ష్మణ్ బాపూజీ లాగే, మలిదశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని కొనియాడారు. కేసీఆర్ నేతలు కేవలం ప్రచారానికే పరిమితం అయ్యారని.. ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారి వంటి అమరవీరుల త్యాగాలను బీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకుందని మండిపడ్డారు. నల్గొండ జిల్లా ప్రజల పాలిట శాపంగా మారిన మూసీ నది కాలుష్యాన్ని తుడిచి పెట్టడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మూసీని శుద్ధి చేసి ఇక్కడి ప్రజలకు మేలు చేస్తుంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు రాజకీయం కోసం దాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ ప్రక్షాళన ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "గత ప్రభుత్వంలో ఫామ్‌హౌస్‌లలో మెషిన్లు పెట్టుకుని భార్యాభర్తల ఫోన్లు కూడా దొంగచాటుగా విన్నారు. ఆ పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి రావాలని కొందరు తిరుగుతున్నారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలి మూలన పడిందని, వైఎస్సార్ హయాంలో ప్రారంభమైన ఎస్ఎల్‌బీసీని కేసీఆర్ పదేళ్లు పట్టించుకోలేదని ఆరోపించారు. వచ్చే ఎన్నికల లోపే ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి నల్గొండకు నీరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు, తమ రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

# బెంగాల్ తరహాలో పోరాటానికి అందరూ సిద్ధం కండి

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా హైదరాబాద్ ఎప్పటికీ బీజేపీ అడ్డానే అని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 3 కార్పొరేషన్లనూ బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ సిటీలో చిన్నపాటి వర్షాలకే రోడ్లు నదులుగా మారుతున్నాయని, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందంటూ మండిపడ్డారు. రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల అక్రమ ఓట్లతో కార్పొరేషన్లను దక్కించుకోవాలని మజ్లిస్ పార్టీ కుట్రలు చేస్తోందని, వారి ప్రయత్నాలను తాము తిప్పికొడతామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు బీజేపీపై పూర్తి నమ్మకముందని, రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తమ పార్టీని గెలిపించేందుకు వారు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. ప్రజల్లో ఉన్న ఆ నమ్మకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ బూత్ అధ్యక్షులపైనే ఉందన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన బీజేపీ బూత్ అధ్యక్షుల సమన్వయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నితిన్ నబిన్ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతోనే హైదరాబాద్ నగరానికి విముక్తి లభించిందన్నారు. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ గళమెత్తగా, బీజేపీ శక్తివంచన లేకుండా పోరాడిందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆ వ్యతిరేకతతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. అయితే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను, ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగులు అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ భావజాలం భారతీయ ఆలోచన కాదని, ఇటలీ ఆలోచన అని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి కేవలం నరేంద్ర మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 2028లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలను బూత్ లెవెల్ కార్యకర్తలు, నేతలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని, వ్యక్తిగత విభేదాలు పక్కనబెట్టి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సమన్వయంతో పనిచేయాలని శ్రేణులకు సూచించారు.

# ఆగని యుద్ధం

మొదటిపేజీ తరువాయి..

11 రోజులకే పరస్పరం భారీ దాడులు జరగడం, ఆ వెంటనే ఈ అత్యవసర చర్చలు ఖరారు కావడం గమనార్హం. దోహాలో జరిగే చర్చల్లో హార్ముజ్ జలసంధి అంశమే ప్రధానం కానుంది. అమెరికా సాంకేతిక బృందం అధిపతి నిక్ స్టెవర్ట్ ఈ చర్చల్లో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ముందుగా వాణిజ్య నౌకల రాకపోకలపై ఉన్న విభేదాలను, మిలిటరీ హాట్‌లైన్ ఏర్పాటును పూర్తి స్థాయిలో పరిష్కరించనున్నారు. ఆ తర్వాతే ఇరాన్ అణు కార్యక్రమం, ఆర్థిక ఆంక్షల సరళీకరణ, దీర్ఘకాలిక శాంతి వంటి విస్తృతమైన అంశాలపై చర్చలు జరగనున్నాయి. గతవారం కుదిరిన అవగాహన ఒప్పందంలో ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా సురక్షితమైన మార్గాన్ని కల్పించడానికి ఇరాన్ అంగీకరించింది. ఇందుకు ప్రతిగా, ఇరాన్ రేవులపై విధించిన కఠినమైన నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయడానికి అమెరికా సమ్మతించింది. భవిష్యత్తులో సముద్ర మార్గంలో ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా ఉండటానికి అమెరికా నౌకాదళ దళాలకు, ఇరాన్ సాయుధ బలగాలైన 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్'కు మధ్య నేరుగా ఒక మిలిటరీ 'హాట్‌లైన్' ఏర్పాటు చేయాలని కూడా స్విట్జర్లాండ్‌లో జరిగిన చర్చల్లో నిర్ణయించారు. అయితే, ఈ కమ్యూనికేషన్ ఛానల్ ఇంకా అందుబాటులోకి రాకముందే ఇరుపక్షాల మధ్య మళ్లీ వివాదం రేగింది. హార్ముజ్ జలసంధి గుండా వెళ్లే ప్రతి నౌక తప్పనిసరిగా తమ అధికారులతో ముందస్తుగా సమన్వయం చేసుకోవాలని ఇరాన్ పట్టుబట్టడం, ఇది ఒప్పంద పరిధిని దాటి వ్యవహరించడమేనని అమెరికా భావించడంతో కుదిరిన ఒప్పందం విచ్ఛిన్నమైంది. ఈ వారాంతంలో ఇరుదేశాల మధ్య జరిగిన దాడులు పశ్చిమాసియా ప్రంతాన్ని భయాందోళనకు గురి చేశాయి. హార్ముజ్‌లో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు చేసిందనే ఆరోపణలతో, అమెరికా సెంట్రల్ కమాండ్ ఇరాన్ కోస్తా రాడార్ కేంద్రాలు, క్షిపణి, డ్రోన్ మౌలిక వసతులపై భారీ వైమానిక దాడులు నిర్వహించింది. 'ఇరాన్‌కు ఒప్పందాన్ని గౌరవించే అవకాశం ఇచ్చాం, కానీ వారు ఉల్లంఘనలకే మొగ్గు చూపారు' అని అమెరికా సైన్యం ప్రకటించింది. దీనికి తీవ్ర ప్రతీకారంగా ఇరాన్ సైన్యం ఏకంగా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బాలిస్టిక్ క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో అమెరికా సైనికులకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని శ్వేతసౌధం పేర్కొంది. కువైట్ తన వైమానిక రక్షణ వ్యవస్థ ద్వారా రెండు ఇరాన్ క్షిపణులను గాల్లోనే కూల్చివేయగా, బహ్రెయిన్‌లో ఒక నివాస భవనం స్వల్పంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో ఇరాన్ తదుపరి దౌత్య చర్చలను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా ఇరాన్‌కు మునుపెన్నడూ లేనంత తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ గనుక శాంతి ఒప్పందాన్ని హేళన చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేశారు. అయితే ఈ పరిణామాలపై ట్రంప్ తీవ్రంగా మండిపడ్డాయి. 'ఇకపై మేము సహనంతో ఉండలేని పరిస్థితి రావచ్చు. గతంలో విజయవంతంగా ప్రారంభించిన సైనిక చర్యను పూర్తిగా ముగించాల్సి వస్తుంది. అదే గనుక జరిగితే, భూమ్మీద 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్' అనే దేశమే ఉనికిలో ఉండదు' అని ట్రంప్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి.

మరోవైపు పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చేలా కనిపిస్తున్నాయి. వరుసగా రెండో రోజు అమెరికా, ఇరాన్ పరస్పరం దాడులు చేసుకున్నాయి. హార్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకల కోసం ఒమన్ ఓ ప్రత్యామ్నాయ రవాణా నడవాను ప్రతిపాదించగా ఇరాన్ విభేదించింది. ఆ మార్గం గుండా వెళుతున్న రెండు నౌకలపై శుక్ర, శనివారాల్లో డ్రోన్ దాడులు చేసింది. ఇది అమెరికా ఆగ్రహానికి కారణమైంది. వెంటనే అగ్రరాజ్యం ఇరాన్‌పై వైమానిక దాడులు చేపట్టింది. శనివారం చేపట్టిన దాడులకు కొనసాగింపుగా ఆదివారం కూడా టెహ్రాన్ సైనిక స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. హార్ముజ్ జలసంధికి సమీపంలో ఇరాన్‌కు చెందిన నిఘా మౌలిక సదుపాయాలు, తీరప్రాంత రాడార్ వ్యవస్థలు, క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలు, మందుపాతరలను అమర్చే సామర్థ్యాలపై దాడులు చేసినట్లు ఖా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ పదేపదే ఉల్లంఘిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. చమురు నౌకలపై ఇరాన్ మళ్లీ దాడులుచేస్తే సంయమనం పాటించే ప్రసక్తే లేదన్నారు. అప్పుడు సైన్యాన్ని రంగంలోకి దించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అదే కనుక జరిగితే ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ ఇక ఉనికిలోనే ఉండదని ట్రంప్ హెచ్చరించారు.అమెరికా దాడులకు ఇరాన్ కూడా ప్రతీకార చర్యలు చేపట్టింది. కువైట్‌లోని అల్ అసద్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్-×=+జ తెలిపింది. బహ్రెయిన్‌లో అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్ నావల్ బేస్ వద్ద ఉన్న 8కీలక సైనిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది.

## సంక్షోభ సమయంలో నా మాట విని పాటించారు

మొదటిపేజీ తరువాయి..

ప్రయోజనాల కోసం పనిచేశారని ఆదివారం (జూన్ 28, 2026) మన్ కీ బాత్ కార్యక్రమంలో పేర్కొన్నారు. ఆయన చేసిన విజ్ఞప్తిని మన్నించి బంగారం కొనుగోలును తగ్గించుకున్నారు, విదేశీ ప్రయాణాలను తగ్గించారు. కార్‌పూలింగ్‌తో పాటు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. తన రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ 135వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని మోదీ దేశ పౌరులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సామూహిక ప్రయత్నాలలో బాధ్యత, దేశం పట్ల అంకితభావం స్పష్టంగా కనిపించిందని అన్నారు. భారత ప్రజలు ఈ ప్రపంచ సంక్షోభాన్ని చాలా బాధ్యతాయుతంగా ఎదుర్కొన్నారనిఅన్నారు. అమెరికా, ఇరాన్ యుద్ధం వల్ల పశ్చిమాసియాలో సంక్షోభ సమయంలో తాను చేసిన విజ్ఞప్తిని గుర్తుచేశారు. ప్రజలు ఓ ఏడాదిపాటు బంగారం కొనుగోలు చేయవద్దని, విదేశీ ప్రయాణాలకు దూరంగా ఉండాలని తాను కోరానట్లు గుర్తు చేసుకున్నారు. తన మాట విని ప్రజలు ఆచరించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. పౌరుల ఈ సహకారంతో కష్టకాలంలో చిన్న చిన్న చర్యలు కూడా దేశానికి పెద్ద సహకారం అందిస్తాయని స్పష్టం చేస్తుందని అన్నారు. ప్రధాని మోదీ ప్రజల మారిన అలవాట్లను కూడా ప్రస్తావించారు. చాలా మంది తమ ఇష్టానుసారం కార్‌పూలింగ్ ప్రారంభించారని అన్నారు. ఒకే దిశలో ప్రయాణించే ప్రజలు కలిసి ప్రయాణించడం మొదలుపెట్టారు. చాలా మంది మెట్రో, బస్సు వంటి ప్రజా రవాణా సేవలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ ప్రయత్నాలు కష్టకాలంలో దేశ ప్రజలు జాతీయ ప్రయోజనాల కోసం కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని రుజువు చేస్తాయని తెలిపారు. పెరుగుతున్న భారత ఏరోస్పేస్ సామర్థ్యం గురించి ప్రస్తావించారు. మేడ్ ఇన్ ఇండియా జ295 ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఉదాహరణగా చెప్పారు. ఇది భారత పెరుగుతున్న శక్తికి నిదర్శనమని అన్నారు.మేడ్ ఇన్ ఇండియా జ295 ఎయిర్‌క్రాఫ్ట్ ఏరోస్పేస్ రంగంలో భారత బలమైన స్థానాన్నిచూపుతుంది. ఈ ప్రాజెక్ట్ ఏరోస్పేస్ తయారీ పర్యావరణ వ్యవస్థలో కొత్త అవకాశాలను సృష్టించింది. మీవీజు రంగాన్ని సైతం బలోపేతం చేసింది. దీనితో ఆత్మనిర్భర్ భారత్ కల మరింతగా బలపడుతోంది. ఈ ప్రాజెక్ట్ ఏరోస్పేస్ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు అనుసంధానమైన మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు కూడా కొత్త అవకాశాలను సృష్టిస్తుంది. ఈ చొరవ హై-టెక్నాలజీ రంగంలో పెరుగుతున్న భారత ఆత్మనిర్భరతకు పెద్ద ఉదాహరణ అని' ప్రధాని మోదీ అన్నారు.

## కేతన్ హత్య కేసులో కొత్త ట్విస్టులు..

మొదటిపేజీ తరువాయి..

అయ్యారు. ప్రస్తుతం పూణే రూరల్ పోలీసు కస్టడీలో విచారణ కొనసాగుతోంది. సియా, చేతన్ ఇద్దరూ ఒకరినొకరు బ్లేమ్ చేసుకుంటున్నట్లు విచారణలో తెలిసింది. తన్‌ను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేకపోవడంతో సియా గోయల్ తన ప్రియుడు చేతన్‌తో కలిసి ఈ హత్యకు కుట్ర పన్నిందని పోలీసు వర్గాలు తెలిపాయి. పెళ్లి రద్దు కంటే హత్య చేయడమే సులభమని సియా భావించినట్లు విచారణలో వెల్లడైంది. జూన్ 17న పూణేలోని ఒక కేఫ్‌లో సియా-చేతన్ కలిసి మర్డర్ ప్లాన్ ఫైనల్ చేశారు. లోహగఢ్ కోట గురించి యూట్యూబ్, గూగుల్‌లో సెర్చ్ చేశారు. హత్య పద్ధతులు కూడా ఆన్‌లైన్‌లో వెతికినట్లు ఆధారాలు ఉన్నాయి. ఈ కేసులో పోలీసులు.. సియా సోదరుడు సాహిల్‌ను కూడా విచారించారు. క్రికెట్ ద్వారా.. సియా, చేతన్ మధ్య పరిచయం, ప్రేమ ఏర్పడినట్లు తెలిసింది.ఈ హత్యకు సంబంధించి చేతన్ చౌదరి 10 గంటల 'ఘోస్ట్ స్ట్రాటజీ' అమలు చేశాడు అని పోలీసులు అంటున్నారు. స్ట్రాటజీలో భాగంగా అతను జూన్ 18 ఉదయం 7 గంటలకు మొబైల్ డేటా, ఊూ ఆఫ్ చేశాడు. తన ఫోన్ షాప్‌లో ఉంచి, ఉద్యోగి ఫోన్ తీసుకొని లోహగఢ్ కోటకు వెళ్లాడు. అక్కడ ఉష్ణోగ్రత ఏకంగా 33 డిగ్రీల సెల్సియస్ ఉంటే.. చలివేస్తున్నట్లుగా హుడీ ధరించాడు. తద్వారా తనను ఎవరూ గుర్తించలేరు అనుకున్నాడు. కానీ పోలీసులకు ఆ హుడీయే దొరికిపోయేలా చేసింది. అక్కడ మరే పర్యాటకులూ హుడీ ధరించలేదు. మరి అతనెందుకు ధరించాడు అని చెక్ చేసిన పోలీసులకు.. అతను చేతన్ అని తెలిసిపోయింది. తన స్ట్రాటజీలో భాగంగా చేతన్.. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో సియా సిగ్నల్ కోసం చూశాడు. ఆమె సిగ్నల్ ఇచ్చిన తర్వాత కేతన్‌ను కోట దగ్గర నుంచి కిందకు బలంగా, వేగంగా, సడెన్‌గా నెట్టేశాడు. ఈ కారణంగా కేతన్.. ఈ పరిస్థితిని అస్సలు ఊహించలేదు. అతను తప్పించుకోవాలి అనే ఆలోచనకు కూడా రాకముందే కిందకు పడిపోయాడు. అంతా రెప్పపాటులో అయిపోయింది. అతన్ని తోసేశాక.. చేతన్.. అక్కడి నుంచి వెళ్లిపోయాడు. సాయంత్రం 5.40కి తన మొబైల్ ఇంటర్నెట్ ఆన్ చేశాడు. ఈ స్ట్రాటజీ దర్యాప్తులో కీలకంగా మారింది. దీని ద్వారా అతని ఇన్వాల్వ్‌మెంట్‌పై పోలీసులు ఆధారాలు సేకరించినట్లైంది.

## డబ్బు పంపకాల గొడవతోనే బయటపడ్డ కుట్ర!

పేర్కొన్నారు.సిట్ దర్యాప్తులో రాయాలయ భద్రతా ఏర్పాట్లపై కూడా తీవ్రమైన ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జ్, భద్రతా సిబ్బంది, పీఏసీ (గాూజ), అందుకు సంబంధిత పోలీసుల పాత్రపై కూడా విచారణ జరుగుతోంది. సిట్ సమగ్ర విచారణ తర్వాత శాఖాపరమైన చర్యలు తప్పవని అంతా భావిస్తున్నారు.

రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వాహకుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ట్రస్ట్‌తో ముడిపడి ఉన్న పెద్దలకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు. వారి పాత్రపై మరింత లోతుగా విచారణ జరుగుతోంది.విచారణలో పలువురు అనుమానితుల ఆర్థిక పరిస్థితి తక్కువ సమయంలో భారీగా పెరిగినట్లు వెల్లడైంది. కొందరి ఆర్థిక పరిస్థితి 50 రెట్లు కాగా, మరికొందరిది 100 రెట్ల వరకు ఎలా పెరిగిందనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. భూములు, ప్లాట్లు, హోటళ్ల వంటి నిర్మాణాలు, అనుమానాస్పద ఆస్తులపై విచారణ చేపట్టారు. అయితే చోరీ చేసిన కానుకల పంపకాలలో తలెత్తిన విభేదాలతోనే ఈ వ్యవహారం వెలుగులోకి



వచ్చిందని తెలుస్తోంది.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. టిన్నూ యాదవ్, అతని నెట్‌వర్క్‌కు చెందిన 30 మందికి పైగా వ్యక్తులు పోలీసు, సిట్ నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. అయోధ్య రామ మందిరానికి వచ్చిన కానుకల పంపకాల విషయంలో వారి మధ్య తలెత్తిన పరస్పర వివాదం తర్వాతే ఈ మొత్తం వ్యవహారం బయటపడిందని సిట్ అధికారులు నివేదికలో పేర్కొన్నారు.సిట్ దర్యాప్తులో రాయాలయ భద్రతా ఏర్పాట్లపై కూడా తీవ్రమైన ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జ్, భద్రతా సిబ్బంది, పీఏసీ ), అందుకు సంబంధిత పోలీసుల పాత్రపై కూడా విచారణ జరుగుతోంది. సిట్ సమగ్ర విచారణ తర్వాత శాఖాపరమైన చర్యలు తప్పవని అంతా భావిస్తున్నారు. రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వాహకుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ట్రస్ట్‌తో ముడిపడి ఉన్న పెద్దలకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు. వారి పాత్రపై మరింత లోతుగా విచారణ జరుగుతోంది.

అయోధ్య రామ మందిరం కానుకల దొంగతనం కేసులో సిట్ నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదైంది. ట్రస్ట్ సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన ఫిర్యాదుతో శ్రీ రామ్ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో 8 మంది నిందితులపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు పెట్టారు. నిందితులైన అవినాష్, అనుకల్ప్, కరుణేష్, రామశంకర్, లవ్‌కుష్, మనీష్, సుభాష్, తిన్ను యాదవ్ అలియాస్ శ్రీరామ్ శంకర్.. వీరంతా ఆలయ విరాళాల లెక్కింపు, నగదు నిర్వహణతో సంబంధం ఉన్నవారని తెలిసిందే.ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ సహచరుడైన తిన్ను యాదవ్ వద్దే విరాళాల పెట్టె తాళాలు ఉండేవి. మిగిలిన వారంతా నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొనేవారు. నిందితులంతా క్షేత్రస్థాయి ఉద్యోగులే కావడంతో, ఈ భారీ దోపిడీ కేవలం వీరి పనేనా లేక వెనుక ఉన్నతాధికారుల హస్తం, రక్షణ ఏమైనా ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## అబద్ధాల అధికారితో అవస్థలు

**– పార్టీ నాయకులును మించిన అధికారి**

**వ్యవహారం బూటకాపు మాటలతో రోజుకో వైఖరి కహాని అధికారి వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక పాత్రికేయులు**




**కొమరం భీం జిల్లా ప్రతినిధి (వాంకిడి) జూన్ 28 ప్రజా జ్యోతి :** ప్రభుత్వం పాత్రికేయులకు అందిస్తున్న ప్రభుత్వ ఫలాలు పాత్రికేయులకు అందకుండా అడ్డుపడుతున్న అబద్ధపు అధికారి వ్యవహార శైలిపై కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సీనియర్ పాత్రికేయులు అసంతృప్తి వ్యక్తపరిచారు తమకు న్యాయబద్ధంగా ప్రభుత్వం అందిస్తున్న అక్రిడేషన్ కార్డుల జారీ కొందరికి ఇస్తూ మరికొందరిపై పక్షపాత ధోరణి చూపెడుతున్న అబద్ధపు అధికారి ప్రభుత్వ అధికారేనా? ప్రైవేట్ వ్యక్తులు నియమించిన వ్యక్తి లాగా ప్రభుత్వ నిబంధనాలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ గుర్తింపు కార్డులను అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుకు అందించకుండా ఆలస్యపు చర్య పూటకో మాట రోజుకో మాట జర్నలిస్టులకు చెప్పడం పై అనుమానాలు కలగక మానని పరిస్థితి ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేయాల్సిన అధికారి పనితీరు ఇందుకు భిన్నంగా బినామీ వ్యక్తి లాగా పని చేయడం పై అసంతృప్తి వ్యక్తం చేసిన స్థానిక పాత్రికేయులు కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరైన పద్ధతి కాకుండా తక్షణమే నిలిపివేసిన పాత్రికేయులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు అందించి ఆసిఫాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక పాత్రికేయులు అభిప్రాయపడ్డారు.

## చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వార్డు సభ్యురాలు



**ఆసిఫాబాద్ జూన్ 28 ప్రజా జ్యోతి :** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండల కేంద్రంలోని రాంనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని 10వ వార్డు సభ్యురాలు మండోకర్ తూర్పుబాయ్ చిన్నారికి పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ హరిత

**ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి**



**ఆసిఫాబాద్ జూన్ 28 ప్రజా జ్యోతి :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాజంపేట గ్రామపంచాయతీలో జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదివారం ప్రారంభించారు. చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్స పోచయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగా, వార్డు సభ్యులు బొట్టుపల్లి లావణ్య, నిర్మల, వేణు, కిషోర్, నానయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, సంతోష్, నాగేందర్, సంబంధిత శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## లైన్స్ క్లబ్ సభ్యులు సమాజసేవకు అంకితం కావాలి




**దండేపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** లైన్స్ క్లబ్ సభ్యులు సమాజసేవకు అంకితం కావాలని జిల్లా సెకండ్ గవర్నర్ డా. ఉదారి చంద్రమోహన్ పేర్కొన్నారు.. ఆదివారం స్థానిక లైన్స్ క్లబ్లో నూతన నూతన కమిటీ ప్రమాణస్వీకారం నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వీటిని పేదలకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జక్కు భూమేష్, రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్, కార్యదర్శి కస్తూరి సతీష్, జోన్ చైర్ పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్, అధ్యక్ష కార్యదర్శులు కొండూ జనార్దన్, గడ్డం రామచందర్, కోశాధికారి కోశాధికారి కల్లెం రాజన్న, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి రాజన్న, అన్నం సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇండియన్ నేవీ ఆర్మీలో ఉద్యోగం సాధించిన యువకునికి ఘణ సన్మానం



**కడెం, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** మండలంలోని ఎలగడప గ్రా మానికి చెందిన రామగిరి హ ర్షిత్ ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇండియన్ నేవీ ఆర్మీలో ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ భూక్య జాన్సన్ నా యక్ నాయకత్వంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకు లు కడెం మండల మాజీ ఎం పీపీ భూక్య అమ్మి బాపు రా వు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు రామగి రి హర్షిత్ కు పూల గజమాల వేసి,శాలువా కప్పి, స్వీట్లు తి నిపించి ప్రత్యేక శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా భూక్యా అమ్మి బాపు రావు మాట్లాడుతూ కుటుంబానికి, గ్రామానికి, మండలానికి జిల్లా కు మంచి పేరు తీసుకువచ్చిన హర్షిత్‌ను అభినందించా రు. భవిష్యత్తులో మరిన్ని వి జయాలు సాధించాలని ఆ కాంక్షించారు. యువత కూడా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యా లను సాధించి మంచి భవి ష్య త్తును నిర్మించుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దీకొండ రాములు, మాజీ ఉప సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు రాపర్తి లక్ష్మణ్, వార్డ్ మెంబర్ తోడిశెట్టిల క్ష్మీరాజ్యం, తోడిశెట్టి బాల య్య, వంగ వెంకటేష్ గౌడ్, డాక్టర్ సందు శ్రీనివాస్, రాపర్తి పెద్ద లక్ష్మణ్, దుర్గం రఘు, మై నార్టీ అధ్యక్షుడు సిరాజ్ హైమ ద్ పాల్గొన్నారు.

## బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు









**– ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష**
**– టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం**

**బాసర, జూన్ 28:(ప్రజా జ్యోతి) :** పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల చోరీ జరిగిన మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మంత్రి సందర్శించి ఘటనపై ఆరా తీశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు ఇంద్రప్రస్థ గెస్ట్ హౌస్‌లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, టెండర్ల ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి, ఆలయ ఈవో అంజనాదేవితో మంత్రి సమీక్ష నిర్వహించారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అసిఫాబాద్ బస్ స్టేషన్‌లో అరాచకం..

**కంట్రోల్ రూమ్ ఎదుటే మద్యం మత్తులో వీరంగం! అధికారులు మౌనమేనా?**





**అసిఫాబాద్, కొమురం భీం జిల్లా: ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జూన్ 28 :** అసిఫాబాద్ బస్ స్టేషన్‌లోని కంట్రోల్ రూమ్ ఎదుట కొందరు వ్యక్తులు మద్యం మత్తులో బహిరంగంగా అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ హంగామా సృష్టిస్తున్నారని ప్రయాణికులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. మహిళలు, విద్యార్థులు, కుటుంబాలతో ప్రయాణించే ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన కేంద్రంలోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోపణల ప్రకారం, అసిఫాబాద్ డిపోలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి కూడా కంట్రోల్ రూమ్‌లో ఎక్కువ సమయం గడుపుతూ ప్రయాణికులకు వినిపించేలా అనుచిత భాషలో మాట్లాడుతున్నాడని చెబుతున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కంట్రోల్ రూమ్ ప్రజల భద్రత కోసం ఉందా? లేక ఇలాంటి ఘటనలను చూసి మౌనంగా ఉండడానికా? అనే ప్రశ్నలు ప్రయాణికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. బస్ స్టేషన్‌లో భద్రతా వ్యవస్థపై పర్యవేక్షణ బలహీనపడిందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. రోజూ వందలాది మంది ప్రయాణించే బస్ స్టేషన్‌లో ఇటువంటి పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన





**దండపల్లి, జూన్ 28 ప్రజాజ్యోతి :** మంచిర్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం (గూడెం గుట్ట) ఆలయ పునర్నిర్మాణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్లను, పనులు జరపవలసిన స్థలాన్ని, ప్రస్తుత దేవాలయాన్ని, ఆలయ ప్రాంగణాన్ని ఆదివారందేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ డాక్టర్ శశిధర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు ఈ తనిఖీ నిర్వహించారు.

**స్వామివారి దర్శనం – ఆశీర్వచనం :** ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ డాక్టర్ శశిధర్ దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు, వేద పండితులు, దేవస్థాన అధికారులు ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేశారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్ గారు, అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రతాప్, సంతోష్ రెడ్డి గార్లు, దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, జిల్లా అర్జీపిఆర్ఎస్ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, దండపల్లి మండల ప్రజా ప్రతినిధులు అక్కల వెంకటేశ్వర్లు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ

**– మందమర్రిలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి ఘన ప్రారంభం**
**0–5 ఏళ్ల పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి**
**– మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు.**



**మందమర్రి, జూన్ 28(ప్రజాజ్యోతి) :** చిన్నారులను పోలియో మహమ్మారి బారిన పడకుండా కాపాడేందుకు చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం మందమర్రి మున్సిపాలిటీలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. మున్సిపాలిటీ పరిధిలోని దీపక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు ప్రారంభించి, 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ టి. రాజలింగు మాట్లాడుతూ, “పట్టణంలోని ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా జీవితాంతం పోలియో వ్యాధి నుంచి రక్షణ కల్పించవచ్చు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అందువల్ల 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి” అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో దీపక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జాహ్నవి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఇన్‌చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ. రఘురాం, మెప్మా సిబ్బంది, రీసోర్స్ పర్సన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ఆరోగ్య సిబ్బందికి, సహకరించిన ప్రజాప్రతినిధులకు మున్సిపల్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## కుమారి గ్రామంలో ఘనంగా పల్స్ పోలియో చుక్కల పంపిణీ

**ఐదేళ్లలోపు పిల్లలందరికీ చుక్కలు వేయించాలి : ఏఎన్ఎం రాణి**



**నేరడిగొండ జూన్ 28(ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం అత్యంత విజయవంతంగా ప్రారంభమైంది. స్థానిక ఏఎన్ఎం రాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పాక్స్ చైర్మన్ మందుల రమేష్, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి ముఖ్య అతిథులుగా హాజరై, చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం రాణి మాట్లాడుతూ... పుట్టిన పసికందు నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో బారిన పడితే పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక ఇబ్బందులను మనం నిత్యం చూస్తూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలు వైకల్యం బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై ఉందన్నారు. గ్రామంలోని అర్హులైన పిల్లలందరికీ వంద శాతం పోలియో చుక్కలు వేయించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త భూతి పుష్పలత, అంగన్‌వాడీ టీచర్ సుమలత, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమన్ని పరిశీలించిన నోడల్ అధికారి - డాక్టర్ నిలోఫర్



**నేరడిగొండ జూన్ 28(ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న పోలియో చుక్కల పంపిణీని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నిలోఫర్ మేడం ప్రత్యేకంగా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, మండలంలో ఏ ఒక్క పిల్లవాణ్ణి కూడా వదలకుండా వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సద్దాం, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఫార్మసిస్ట్ అరుణ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, నరసయ్య, ఆశా కార్యకర్త గీత, అంగన్‌వాడీ టీచర్ రాణి, ఆయా బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు వేయించు.. జీవితానికి రక్షణ కల్పించు

**– పిల్లల ఆరోగ్యం భవిష్యత్తు భద్రతే ముఖ్యం**
**– నిండు జీవితాలే ముద్దు–నిర్లక్ష్యాలు వద్దు**
**– ఆరోగ్య సమాజంతో అద్భుతాలు**
**– దన్నూరు బి గ్రామ సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి**



**బోథ్, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్స్ పోలియో' కార్యక్రమాన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పిల్లల ఆరోగ్య భవిష్యత్తు భద్రతకు రెండు చుక్కలు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన పిల్లలు సమాజానికి సంపద లాంటివారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, చిన్నారుల తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోనాపూర్‌లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం



**ఆసిఫాబాద్ జూన్ 28 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సోనాపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, సురేష్ అంగన్‌వాడీ టీచర్ భారతి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించేందుకు ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి

- 5 ఏళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూన్ 28 (ప్రజాజ్యోతి):
జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్)లో



ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న సుమారు 46 వేల మంది చిన్నారులకు 343 పోలియో బూత్‌ల ద్వారా చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. బూత్‌ల వద్ద చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులను ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన వారు తమ ప్రాంతంలోని ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

- వనపర్తి జిల్లాలో 98.5 శాతం లక్ష్యం పూర్తి
- ట్రాన్సిట్ పాయింట్లు, మొబైల్ బృందాలతో విస్తృత ఏర్పాట్లు

వనపర్తి, జూన్ 28 (ప్రజాజ్యోతి):
వనపర్తి జిల్లాలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా సాగింది. జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో మొత్తం 46,150 మంది లక్ష్య చిన్నారులు ఉండగా, తొలి రోజే 45,848 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడంతో 98.5 శాతం లక్ష్యాన్ని అధికారులు



సాధించారు. కార్యక్రమం విజయవంతం కోసం ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ పాయింట్లు, మొబైల్ బృందాలు బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇటుక బట్టీలు, సంచార కుటుంబాలు తదితర ప్రాంతాల్లోని చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించాయి. ఇంకా పోలియో చుక్కలు వేయించని చిన్నారులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేయడం కొనసాగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్యవంతమైన చిన్నారులే దేశ భవిష్యత్తు-పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం:మంజుల ధర్మ

వడ్డేపల్లి జూన్ 28(ప్రజా జ్యోతి)
:వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ,కౌన్సిలర్ విజయభాస్కర్, అంగన్‌వాడీ టీచర్లు,ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మంజుల ధర్మ మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి



చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ఎంతో అవసరమని అన్నారు.ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం,ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్న ఆమె,ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణం కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,ఆరోగ్య శాఖ సిబ్బంది,ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయం

నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)
మాజీ ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఆదివారం పి.వి నరసింహారావు కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పీ.వీ నరసింహారావు దేశానికి అందించిన సేవలు,సంస్కరణలు నేటికీ చిరస్మరణీయమని దేశాభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని పి.వి.నరసింహరావు అందరు ఆదర్శనంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు జక్క రాజు,కౌన్సిలర్లు అవంచ మాధవి రాజు, మొహ్మద్ నిజాముద్దీన్,పడిగే శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి:ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జూన్28(ప్రజా జ్యోతి ప్రతినిధి): పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా



పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యకరమైన భావితరాల నిర్మాణంలో భాగస్వాములు కావాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ సమీపంలోని ఎంసీహెచ్ సెంటర్ (దూద్ దవాఖాన)లో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమం దేశ ఆరోగ్య రంగంలో అత్యంత కీలకమైన ప్రజారోగ్య కార్యక్రమమని అన్నారు.దేశాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులను జీవితాంతం పోలియో వ్యాధి నుంచి రక్షించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించవచ్చని పేర్కొన్నారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.జిల్లావ్యాప్తంగా ఆరోగ్య శాఖ విస్తృతంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ,పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సంధ్య కిరణ్మయి,వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

-ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి
-కౌన్సిలర్ కావలి నరసింహ (పీకే)

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 28 (ప్రజా జ్యోతి):
ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామని నాలుగో వార్డ్ కౌన్సిలర్ కావాలి నరసింహ పీకే అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నారాయణ పేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలోని 4వ వార్డులో ఉదయం మున్సిపల్ కౌన్సిలర్ కావాలి నరసింహ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నరసింహ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు వయస్సు



ఉన్న ప్రతి చిన్నారికి సమీపంలోని ఆరోగ్య కేంద్రాలు లేదా అంగన్వాడీ కేంద్రాలకు తీసుకెళ్లి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా వారిని భవిష్యత్తులో పోలియో మహమ్మారి బారిన పడకుండా రక్షించవచ్చు అని అన్నారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని చిన్నారుల ఆరోగ్య రక్షణకు పోలియో చుక్కలు కీలకమని వ్యాఖ్యానించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అందరి బాధ్యత అని కావున తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను సమీపంలోనే పోలియో కేంద్రాల వద్దకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కల్లూరి నాగప్ప, ఆశ వర్కర్లు రాధమ్మ, నాగేంద్రమ్మ బిఆర్ఎస్ నాయకులు శివకుమార్, భీమేష్, అశోక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయం..

- కాంగ్రెస్ ప్రజాసేవలో ముందుకు సాగుతుంది : డీసీసీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, జూన్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహా రావు 105వ జయంతి వేడుకలను మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)




కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆదివాసీ చైర్మన్ శంకర్ నాయక్ నేతృత్వంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఆశీర్వాద బస్ యాత్ర డీసీసీ కార్యాలయానికి చేరుకుంది. విచ్చేసిన ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నాయకులందరూ కలిసి మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, గిరిజనుల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నాయకత్వంలో ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేసి గిరిజనులకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో విశేష అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహా రావు సేవలను స్మరించుకుంటూ, దేశ ఆర్థిక సంస్కరణలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో ముందుకు సాగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ కమిటీ సభ్యుడు సత్తూర్ చంద్రకుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, కలీమ్ ఉషారాణి, గోపాల్ యాదవ్, రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జిల్లా
మత్స్యకార సంఘం అధ్యక్షుడు గౌనెల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బూరెమోని చందు యాదవ్, మల్లేష్ యాదవ్, వినయ్ కుమార్, హరినాథ్, ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది

-ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి
-ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ మున్సిపాలిటి పరిధిలోని హౌజింగ్ బోర్డు మరియు స్థానిక బస్టాండ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యతని పోలియో నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి,ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని,తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది అని,ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం కావడానికి



వైద్య సిబ్బంది,అధికారులు చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు,కౌన్సిలర్ నిజామొద్దీన్.పడిగె శంకర్, కాంగ్రెస్ నాయకులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలతో పోలియోకు చెక్... మహబూబ్‌నగర్‌లో ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమం

మహబూబ్‌నగర్, జూన్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ మేయర్ గుమ్మల మమత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు ప్రారంభించి ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా తమ




పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. "రెండు చుక్కల జీవం – పిల్లల జీవితానికి శ్రీరామరక్ష" అనే సందేశాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేయర్ కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం!

-రెండు చుక్కల వ్యాక్సిన్ తో పోలియో నివారణ
-లక్షా 17 వేల 500 పోలియో దోసులు సిద్ధం

నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)
నాగర్‌కర్నూల్ జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని,ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పిలుపునిచ్చారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కృష్ణతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా వైద్యశాఖ అధికారులతో ఆరాతీసి జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన పోలియో బూత్‌లు,వ్యాక్సిన్ నిల్వలు,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ కార్యకర్తల వలు,రవాణా సౌకర్యాలు,ప్రచార కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులనడిగి వివరాలను తెలుసుకుని ప్రతి పోలియో కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలియో శాశ్వత వైకల్యానికి దారితీసే అత్యంత ప్రమాదకర వ్యాధి అయినప్పటికీ,రెండు చుక్కల వ్యాక్సిన్‌తో





పోలియోను నివారించవచ్చన్నారు. జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులు ఐదేళ్లలోపు పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకువచ్చి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారికూడా మిగులకుండా తప్పకుండా పోలియో చుక్కలు వేసేందుకు వైద్య సిబ్బంది శ్రద్ధతో పనిచేయాలని సూచించారు.మొదటి రోజు పోలియో కేంద్రాలకు రాని చిన్నారులను గుర్తించి తదుపరి రోజుఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయాలని కలెక్టర్ తెలిపారు.ముఖ్యంగా నల్లమల్ల ప్రాంతంలోని గిరిజన తండాలు,వలస కూలీలు, మారుమూల గ్రామాలు,నిర్మాణ కార్మికుల పిల్లలు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో ఉన్న చిన్నారులకు కూడా పోలియోచుక్కలు అందేవిధంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని,ప్రజాప్రతినిధులు,ఆశ కార్యకర్తలు,స్వచ్ఛంద సంస్థలు,గ్రామ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది,వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని,పోలియో రహిత భారతదేశాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కలెక్టర్ కోరారు.అనంతరం జిల్లా వైద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు 1,00,624 మంది చిన్నారుల్ని గుర్తించామని వీరందరి కోసం 1,17,500 దోసుల పోలియో వ్యాక్సిన్ సిద్ధంగా ఉన్నాయని,జిల్లాలో 631 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసామని వీటిలో గ్రామీణ,పట్టణ పోలియో బూత్‌లతో పాటు బస్టాండ్లు,రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేశామని,నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 20 మండలాలు, 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ,మొదటి రోజు మిగిలిన చిన్నారులను రెండు రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేసి 100 శాతం లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్,వైద్యులు,ప్రజా ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట ప్రతినిధి జూన్ 28 (ప్రజా జ్యోతి)
ఐదేళ్ళలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంతమంది చిన్నారులు ఉన్నారు? ఎన్ని కేంద్రాలను ఏర్పాటు చేశారని, అవసరమైన దోసుల వాక్సిన్ అందుబాటులో ఉందా అని ప్రోగ్రామ్ అధికారిని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, కౌన్సిలర్లు ప్రభాకర్, రాజేష్ ఘట్, ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ, ఏఎన్ ఎం సువిశేషమ్మ, అంగన్ వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 12ఏళ్ల మోడీ పాలన సుభిక్షపాలన

నారాయణపేట ప్రతినిధి జూన్ 28 (ప్రజా జ్యోతి)
ప్రియతమ ప్రధానమంత్రి గౌ"శ్రీ నరేంద్రమోదీ గారి 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నారాయణపేట మున్సిపాలిటీలోని 7వ వార్డు భీమండి కాలనిలో





(స్వచ్ఛభారత్) నిర్వహించి శివాలయం శుభ్రపరచడం, అక్కడి ప్రైమరి స్కూల్లో అమ్మ పేరుమీద ఒకమొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కేంద్రప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను కలిసిన సందర్భంలో లబ్ధిదారులు మాట్లాడుతూ మోడీగారి పథకాల వల్ల తమకు ఎంతోలబ్ధి చేకూరింది అని చెబుతూ మోడీ గారికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోడీ గారి పాలనలో దేశం ఏ రకమైన అభివృద్ధి సాధించిందో అక్కడి ప్రజలకు తెలుపుతూ ప్రతిఒక్కరు కూడా తల్లిపేరుతో ఒక మొక్కను నాటాలని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఓ బి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రఘురామయ్య గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కల్పన రఘురామయ్య గౌడ్, బీజేవైఎం మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రకాష్,వార్డు మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీవీకి ఘన నివాళులు

**- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 28, (ప్రజా జ్యోతి) :** భారత మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, తెలంగాణ ముద్దుబిడ్డ పాములపర్తి వెంకట నరసింహారావు 105వ జయంతి సందర్భంగా హనుమకొండలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. నగరంలోని కొత్త బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన పీవీ నరసింహారావు విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ శాసనసభ్యులు సతీష్, రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్, పీవీ మదన్ మోహన్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పీవీ నరసింహారావు దేశ ఆర్థికాభివృద్ధికి చేసిన సేవలు, ఆయన రాజకీయ దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యం, బహుభాషా పాండిత్యాన్ని స్మరించుకున్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

## పోలియో చుక్కల కార్యక్రమానికి శ్రీకారం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 28, (ప్రజా జ్యోతి) :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (మిషన్ ఆసుపత్రి)లో జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కలిసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. దుర్గా రామ్‌కుమార్, సీనియర్ మెడికల్ అధికారి డా. మహేందర్, మాస్ మీడియా అధికారి సుభాష్, ఆసుపత్రి వైద్యాధికారి డా. విజయలక్ష్మి, స్టేట్ రెడ్‌క్రాస్ సభ్యుడు ఈ.వి. శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయించండి చిన్నారులను రక్షించండి

**కౌన్సిలర్ కొక్కిరాల దీప్తి రాకేష్ రావు**



**పరకాల, జూన్ 28, (ప్రజా జ్యోతి):** జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 14వ వార్డు కౌన్సిలర్ కొక్కిరాల దీప్తి రాకేష్ రావు ఆదివారం స్థానిక పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులంతా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. సెలవు దినమైనప్పటికీ ప్రజారోగ్యం కోసం విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సేవలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాడి భగవాన్ రెడ్డి, బండి వెంకటేష్, వైద్యుడు డా.తూమ్ వంశీరెడ్డి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్‌కు భీమారంలో స్థల పరిశీలన

**- పోలీస్ శాఖ స్థలాల వినియోగంపై సీపీ సమీక్ష**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 28, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లాలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం భీమారంలోని పూర్వ సీఆర్‌పీఎఫ్ క్యాంపును పరిశీలించారు. ప్రస్తుతం సుబేదారి పోలీస్ స్టేషన్ ఆవరణలో కొనసాగుతున్న మహిళా పోలీస్ స్టేషన్‌కు ప్రత్యామ్నాయంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశాలపై అధికారులతో చర్చించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే బాధితులకు సులభంగా చేరుకునే విధంగా, ప్రజా రవాణా సౌకర్యాలు, పార్కింగ్, మౌలిక వసతులు, అలాగే ఏర్పాటు చేయనున్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రానికి అవసరమైన స్థలంపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం వరంగల్ నగరంలోని గోపాలస్వామి దేవాలయం సమీపంలోని పూర్వ రీజినల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ భవనం, కాకతీయ వైద్య కళాశాల వద్ద పోలీస్ శాఖకు చెందిన స్థలాలను కూడా కమిషనర్ పరిశీలించారు. కమిషనరేట్ పరిధిలోని ఈ స్థలాలను భవిష్యత్తులో ఎలా వినియోగించుకోవాలి, ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలనే అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (క్రైమ్స్) బాలస్వామి, ఏసీపీ సదయ్య, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, రాఘవేందర్, కరుణాకర్, సుజాత, ఆర్‌ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత భారత దేశమే మన ఏకైక లక్ష్యం

- నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు
- 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయిద్దాం
- పోలియో రహిత సమాజాన్ని స్థాపించుదాం - సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి





**రాయపర్తి జూన్ 28 ప్రజా జ్యోతి :** పోలియో రహిత భారతదేశమే లక్ష్యంగా పనిచేయాలని 0నుండి5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మింప చేద్దామని రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి అన్నారు. ఆదివారం రాయపర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని 40 గ్రామపంచాయతీలలో బస్టాండ్లలో, జనం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో సున్నా నుండి ఐదు సంవత్సరాలలో చిన్నారులకు పోలియో చుక్కలు ఆయా గ్రామాల సర్పంచ్ అధికారులు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారుల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను తీసుకొని వచ్చి పోలియో చుక్కలను వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వైద్యాధికారులు, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్ వాడి కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలియో రహిత భారత దేశమే మన ఏకైక లక్ష్యం

### పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి



**వర్ధన్నపేట, జూన్ 28, ప్రజాజ్యోతి :** ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి కోరారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ఆయన సందర్శించి, 12వ వార్డు కౌన్సిలర్ తిరుపెల్లి వాణితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆరోగ్య శాఖ చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. సమీపంలోని పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకువచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇతర పోలియో కేంద్రాల్లో కూడా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నీలగిరి స్వామి తండాలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, ఆర్టీసీ బస్టాండ్ పోలియో కేంద్రంలో 1వ వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపరావు, భవానీకుంట తండాలో 4వ వార్డు కౌన్సిలర్ నునావత్ కమిలి, డి.సి. తండా ప్రభుత్వ పాఠశాలలో వార్డు కౌన్సిలర్ మాలోతు దేవేందర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు రమ, కళ్యాణి, అంగన్‌వాడీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తిరుపెల్లి కుమారస్వామి, బక్కతట్ల రాజు, వేంకన్న, పూజారి శ్రీనివాస్, బచ్చు గంగాధర్ రావు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## అక్రమ కట్టడాలపై చర్యలేవి?

- రాజకీయ నాయకుల అండతోనే జాప్యమా?
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో విలువైన ప్రభుత్వ భూమి నీ స్వాధీనం చేసుకోవాల్సిన అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం గ్రామంలో ఎంతో విలువ గల భూమి కబ్జా చేసిన దానిపై ఇప్పటి వరకు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోక పోవడానికి కారణం ఏంటని ఆయన అన్నారు. రాజకీయ పలుకు బడితో కబ్జా దారులు ధీమాగా ఉన్నారని కట్టడాలు చేస్తున్న స్పందించక పోవడం చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు. ఎవరైతే అక్రమంగా కట్టడాలు నిర్మించారో వారిపై కఠిన చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమి నీ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే భూమిలో ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారని అదే భూమిలో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు కలిసి భూమిని ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేపడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు స్పందించక పోవడంపై ఆంతర్యం ఏమిటో అని అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులకు విలువైన భూములు వారి ఆధీనంలోకి ఎలా వెళ్తున్నాయో అధికారులు జవాబు చెప్పాలని కోరారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిప క్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి రాజీ లేకుండా విధులు నిర్వర్తిస్తా

- ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలి
- నూతన సీఐ జి. సూర్యప్రకాశ్‌కు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**ఏటూరునాగారం, జూన్ 28 ప్రజాజ్యోతి :** ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన జి.సూర్యప్రకాశ్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించిన కాంగ్రెస్ నాయకులు, ఏటూరునాగారం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేపట్టే చర్యలకు కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువై, పారదర్శకంగా సేవలు అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. మండల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సీఐ జి. సూర్యప్రకాశ్ మాట్లాడుతూ, ప్రజల సహకారంతో చట్టబద్ధమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందిస్తామని, శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి రాజీ లేకుండా విధులు నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న. పి ఏ సిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు. సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్. మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య. ఆత్మ చైర్మన్ కర్ల అరుణ. మహిళా నాయకురాలు కట్కూరిక రాధిక. ఉదయ్. మంజుల. యూత్ జిల్లా ఉప అధ్యక్షులు సర్వ అక్షిత్. నాయకులు, రంజిత్. సరికొప్పుల శ్రీనివాస్. ఇసం నర్సయ్య. గంపల శివ. సోదరి రామ్ నర్సయ్య. రమేష్. పొలబోయిన గోపాల్. సర్వ సాయి. కోడగోర్ల పోషయ్య. కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో విజయవంతంగా ప్రత్యేక పోలియో కార్యక్రమం



**కన్నాయిగూడెం, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం ప్రత్యేక పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారి డా.క్రాంతికుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. క్రాంతికుమార్ మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 23 పోలియో బూతులను ఏర్పాటు చేశారు. ఈ బూతుల ద్వారా 1,842 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు (ఎం ఎల్ హెచ్ పీ ఎస్ ), సూపర్వైజర్లు, పురుష మరియు మహిళా హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మసీ ఆఫీసర్, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజ్యాధికార సమరభేరి సభకు ఆహ్వానం అందజేసిన రవి పటేల్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 28 :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున భూపాలపల్లి లోని అంబేద్కర్ హమాలీ సంఘం కార్మికులకు, ది కాకతీయ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్ల సంఘం సభ్యులకు, బీసీ నాయకుడు గుమ్మడి ప్రదీప్, తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, అలాగే జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులకు జూలై 5న భువనగిరిలో జరగనున్న రాజ్యాధికార సమరభేరి సభకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, రాజకీయ మార్పు రావాలంటే తీన్మార్ మల్లన్న నాయకత్వం అవసరమని అన్నారు. జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభ రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ప్రభంజనం సృష్టిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, వివిధ కుల సంఘాల నాయకులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున సభకు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండు కరుణాకర్, మోటపోతుల సమ్మయ్య, రవీందర్, వనం నరేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, జూన్ 28, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా 'రాయపర్తి మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావత్ బాలు నాయక్ కుమారుడు అజిత్ నాయక్ - కల్పన వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఆయన వెంట మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, సురేందర్ రాథోడ్, పూస మధు, రంగారెడ్డి, చందు రాము, కార్యకర్తలు గ్రామస్తులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియోరహిత సమాజం మనందరి లక్ష్యం

**మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**



**నర్సంపేట జూన్ 28 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ప్రారంభించారు. నర్సంపేట జడ్పీఎస్ఎస్ బాలుర హైస్కూల్లో చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని అన్నారు, భవిష్యత్తులో చిన్నారులు పోలియో వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలని చిన్నారుల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని తల్లిదం డ్రులకు సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం, పోలియో రహిత దేశానిర్మానానికి ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీ వాణి, ఆశ వర్కర్ కోమల, తదితరులు పాల్గొన్నారు.

## నాగూర్ల పరామర్శ



**నడికూడ, జూన్ 28, (ప్రజా జ్యోతి) :** నడికూడ మండలానికి చెందిన మాజీ సర్పంచ్ ఊర రవీందర్ సతీమణి నిర్మల, బీఆర్ఎస్ నాయకుడు గోనెల శరత్ తల్లి కనుక లక్ష్మి మృతి చెందడంతో తెలంగాణ రైతు రుణ విమోచన సంస్థ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఆదివారం వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, రైతు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పోలియో రహిత గ్రామంగా అలియాబాద్

**- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ సనత్‌కుమార్ పటేల్**



**పరకాల, జూన్ 28, (ప్రజాజ్యోతి) :** ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి అలియాబాద్‌ను పోలియో రహిత గ్రామపంచాయతీగా నిలబెట్టాలని గ్రామ సర్పంచ్ శాతరాసి సనత్‌కుమార్ పటేల్ అన్నారు. ఆదివారం పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలంటే పోలియో నివారణ కార్యక్రమానికి ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, ఆశా కార్యకర్త లలిత, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్ సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

### బి ఎల్ ఓ,లకు సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి దిశా నిర్దేశం

భువనగిరి రూరల్ జూన్ 28,(ప్రజాజ్యోతి)
భువనగిరి మండలం లోని బిఎన్, తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,గ్రామంలో జరుగుతున్న సర్ సమగ్ర ఓటర్ల,జాబితా సవరణ ప్రక్రియ కార్యక్రమాన్ని



పరిశీలించి,బి ఎల్ ఓ లు రావుల అర్చన,దంతురి ఇందిర లకు తగిన సూచనలు,సలహాలు ఇస్తూ అత్యంత బాధ్యతాయుతంగా సర్ కార్యక్రమాన్ని నిర్వహిం చాలని,ఎట్టి పరిస్థితుల్లో ఎవరి ఓటు హక్కు మిస్ కాకుండా చూడాలని,అర్హులైన యువతి,యువకులకు నూతన ఓటు హక్కును కల్పించాలని కోరారు.గ్రామ ప్రజలు కూడా ఎలాంటి గందరగోళానికి గురికాకుండా మీకు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారంలను ను బి ఎల్ ఓ ల సహకారంతో జాగ్రత్తగా నింపి మీయొక్క బూత్ బి ఎల్ ఓ లకు అందజేయాలని కోరారు. భవిష్యత్తులో మీరు ఓటు హక్కు వినియోగిం చుకోవా లంటే కచ్చితంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఓటు ఉన్న ప్రతి క్కరు తప్పకుండా పాల్గొ నాలని అన్నారు.బి ఎల్ ఓ అడిగిన,వివరాలు పత్రాలు చూపించి మీ ఓటు హక్కును నిర్ధారించుకోవలని గ్రామ ప్రజలను కోరారు.

## రెండు చుక్కలు... ప్రతి చిన్నారి భవిష్యత్తుకు సంపూర్ణ రక్షణ

నార్కట్ పల్లి, జూన్ 28 ( ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని పోలియో దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్



జేరిపోతుల భరత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వడ్డగోని రామలింగం, జిల్లా మహేష్, మాజీ ఎంపిటిసి రాధారపు విజయలక్ష్మి బిక్షపతి, మంద ఉమా గిరి, బషీర్, బోడ శంకర్, మాదాసు నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమయం సందర్భం అవసరం లేదు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి

నార్కట్ పల్లి, జూన్ 28 ( ప్రజా జ్యోతి): మనం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు స్థాపించిన మనం స్వచ్ఛంద సంస్థ ప్రతినిత్యం నిరుపేదలకు, మరియు బాటసారిలకు వందమందికి ఆకలి తీరుస్తున్నందుకు,



రెండవసారి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ భయ్యా అనిల్ కుమార్ తెలిపారు. వారి తల్లిదండ్రులు భయ్యా వెంకటయ్య, అలివేలు స్నేహితులు కలిసి మనంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విక్రమాచారి, గుంటూరు ఈశ్వరరావు, పాల శివ పాల్గొన్నారు.

## గుడిపల్లిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం - చిన్నారులకు చుక్కలు వేసిన సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి

గుడిపల్లి మండల , జూన్ 28 (సాక్ష్యం) గుడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ శ్రీ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రియాంక , మాజీ వైస్ ఎంపీపీ ఆర్వెపల్లి సరిత నరసింహా , వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ, కత్తుల రమేష్, హెల్త్ అసిస్టెంట్ గోవింద్ , బిఎల్ ఓ అలివేలు, ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 16లక్షల సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాల మౌళిక వసతులు కల్పించిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

### అభినందించిన జిల్లా కలెక్టర్

భువనగిరి,రూరల్ జూన్ 28(ప్రజాజ్యోతి)
భువనగిరి మండలం లోని తాజ్ పూర్,సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో,ఘనంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పునః ప్రారంభ వేడుకలు,16లక్షల రూ, స్వంత ఖర్చులతో పాఠశాలను పునరుద్ధరించి రాష్ట్ర,స్థాయిలో ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్ జిల్లా,మండల స్థాయి అధికా రులు,ప్రముఖ నాయకుల చేతుల మీదుగా పాఠశాలలో,పలు సాంకేతిక విభాగల ప్రారంభోత్సవం గ్రామంలో పండుగ,వాతావరణం,జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని



ప్రారంభించిన అతిరధ మహారదులు భువనగిరి మండలం లోని తాజ్ పూర్ లోగ్రామ సర్పంచ్ ఆధ్వ ర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా పునః ప్రారంభ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వారి స్వంత ఖర్చులతో,దాదాపు,16లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాల కు దీటుగా కంప్యూటర్ ల్యాబ్, ఎల్ ఈ డి డిజిటల్ క్లాస్ స్క్రీన్ లు,వైఫై సీసీ కెమెరా లు అదునాతన టాయిలెట్లు, ఆర్ ఓ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ లు,మొక్కలు నాటించడం అందమైన గ్రీనరీ ఏర్పాటు క్రీడా సామాగ్రి, తరగతి గదులలో విద్యా విజ్ఞాన



చిత్రపటాలు, సమావేశ వేదిక ఏర్పాటు, నూతన నాణ్యమైన ఫర్నిచర్, విశాలమైన వంటగది రూపకల్పన,ఆటో సౌకర్యం, అదనపు వాలంటీర్ ను నియమించడం, తదితర ఎన్నో అత్యున్నత ప్రమాణాలతో పునరుద్ధరించి విద్యార్థుల సంఖ్య ఎంతో గణనీయంగా పెంచడం జరిగింది.వాటికి సంబం దించిన ప్రారంభోత్సవ వేడుక ను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి జడ్పీ,సీఈఓ శోభారాణి జిల్లా విద్య అధికారి భిక్షపతి సామాజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్ విద్యాధికారి రంగరాజన్ ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,ఏ ఏ పీసీ,చైర్మన్ వైస్ చైర్మన్,గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు,మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు మీద తదితరులు పాల్గొన్నారు.

## నాడు పిల్లలతో కళకళ నేడు సార్లులేక విలవిల

### ఉపాధ్యాయులు కావాలని కలెక్టర్ కి వినతిపత్రం

చింతపల్లి జూన్ 28(ప్రజాజ్యోతి):
మా పాఠశాలలో టీచర్ల కొరత తీర్చాలని ఏప్రిల్ నెలలో కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చినట్లు నెల్వలపల్లి గ్రామ సర్పంచి ఆవుల మల్లీశ్వరి తెలిపారు.వివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల గత 6 సంవత్సరాల క్రితం పిల్లలతో కళకలాడేది.కానీ ఇప్పుడు ఉపాధ్యాయుల కొరత ఉండటంతో పిల్లల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించారు.2018-19 విద్య సంవత్సరంలో 24 మంది విద్యార్థులు ఉండగా మరుసటి సంవత్సరం ప్రధానోపాధ్యాయుడు వేణుగోల్ చొరవతీసుకొని గ్రామస్తుల సహకారంతో పిల్లల సంఖ్య 120కి చేరింది.ఇలా ప్రతి ఏటా చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి కూడ విద్యార్థులు వస్తుండటంతో సుమారు 240 మంది విద్యార్థులతో పాఠశాల కలకలాడేది.ఇలా పాఠశాల సాఫీగా సాగుతుండటంతో 8వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేశారు.ఈ పాఠశాలలో ఎల్.కె.జి నుండి 8వ తరగతి వరకు విద్యాబోధన సక్రమంగా సాగినట్లు వినతిపత్రంలో పొందుపరిచారు.అయితేఅనివార్య కారణాల వల్లన కొందరు ఉపాధ్యాయులు వేరే పాఠశాలలకు డిప్టేషన్ వేసుకున్నట్ల సమాచారం.ఇలా ఉపాధ్యాయుల కొరత తీవ్రం కావడంతో విద్యాబోధనకు ఇబ్బందిగా



మారింది.ఇలా ప్రతి ఏటా పిల్లల సంఖ్య తగ్గుకుంటు వచ్చింది.అక్కడ ప్రైవేట్ కు ఫీజులు కట్టలేక ఇక్కడ పాఠశాలకు పంపలేక గ్రామంలో పిల్లల తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు.మళ్ళీ పాఠశాలకు పూర్వవైభవం రావాలన్న,గ్రామస్తుల ప్రవేటు కష్టాలనుండి తపించడం కోసం గ్రామస్తులతో కలిసి సర్పంచి ఆవుల మల్లీశ్వరి ఉపాధ్యాయుల కొరత తీర్చాలని ఏప్రిల్ నెల 20న జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.అయిన ఉపాధ్యాయుల కొరత తిరలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ చొరవతీసుకొని ఉపాధ్యాయుల కొరత తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వృద్ధాప్యంలోనూ క్రీడా ఉత్సాహం అభినందనీయం

### విశ్రాంత ఉద్యోగుల స్ఫూర్తితో యువత ప్రగతి పథంలో సాగాలి

### కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్

### ఘనంగా జిల్లా స్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా, సాంస్కృతిక పోటీలు

కోదాడ టౌన్, జూన్ 28 (ప్రజా జ్యోతి):
సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించి పదవీ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు ఎంతో ఉల్లాసంగా



క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్ కొనియాడారు. ఆదివారం కోదాడలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సూర్యాపేట జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక కళా పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. నేటి యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల



మహమ్మారి బారిన పడకుండా, విశ్రాంత ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో, చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి దండ శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, ఉపాధ్యక్షులు యస్దాని, భ్రమరాంబ,బాలేమియా, హాజీ నాయక్, జగిని శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాకరమైన జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి

### సి జి ఎమ్ నాగ మల్లేశ్వరరావు

పాలకవీడు, జూన్ 28(ప్రజా జ్యోతి ):
సూర్యాపేట జిల్లా , పాలకవీడు మండలం భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం నందు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో



శిబిరాన్ని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ సవరం నాగ మల్లేశ్వర రావ్ ఫ్యాక్టరీ ఓహెచ్ సి హాస్పిటల్ నందు స్థానిక ఆశా వర్కర్ వనజాక్షితో కలిసి ప్రారంభించారు. ఇట్టి వైద్య శిబిరం లో వయసు రీత్యా అర్హత కలిగిన చిన్న పిల్లలకు (5సంవత్సరాల లోపు పిల్లలకు) పోలియో చుక్కలు వేశారు.,ఈ సందర్భంగా వారు పల్స్ పోలియో కార్యక్రమం ను కొనియాడుతూ ప్రతి తల్లి తండ్రులు తమ చిన్న పిల్లలకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయిస్తూ ఆరోగ్యవంతమైన భావి తరాలను దేశ అభివృద్ధిలో భాగంగా చేయటం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని, ప్రభుత్వం యొక్క నిర్మాణాత్మక ఆచరణను కొనియాడారు.ఇట్టి కార్య క్రమంలో స్థానిక తల్లి తండ్రులు తమ పిల్లలని తీసుకు వచ్చి కార్య క్రమాన్ని విజయ వంతం చేశారు.

## చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా పల్స్ పోలియో కార్యక్రమం

ఆత్మకూర్,ఎం జూన్ 28 (ప్రజా జ్యోతి ):
ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రం వద్ద పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పోలియో



కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్,ఆత్మకూర్ వైద్య అధికారి డాక్టర్ పావని, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, జిల్లా ఫార్మసిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ వార్డు సభ్యులు మచ్చ గిరి అనిల్ తదితరులు, పాల్గొన్నారు.
పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.

## పాలకవీడు మండలంలో 93 శాతం పల్స్ పోలియో లక్ష్యం పూర్తి

పాలకవీడ, జూన్ 28(ప్రజా జ్యోతి ):
పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పలకవీడు మండల పరిధిలోని 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండలంలో మొత్తం 1542 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉండగా, వారిలో 1439 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 93 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు నేరేడుచెర్ల



వైద్యాధికారి పున్న నాగిని తెలిపారు. ఇంకా పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు రేపు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా తల్లిదండ్రులు సహకరించాలని, 5 సంవత్సరాల లోపు ఏ ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 28:** ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని స్థానిక తపాల కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించి, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. దేశాన్ని పోలియో రహితంగా మార్చడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఐదేళ్ల లోపు వయస్సు కలిగిన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. వైద్యుడిగా ఆరోగ్య రంగంపై తనకు ప్రత్యేక అవగాహన ఉందని పేర్కొన్న ఆయన, నియోజకవర్గంలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. ప్రజలు అపోహలను వీడి తమ పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు వివేకానంద, సుబూర్, లక్ష్మణ్, కో–ఆప్షన్ సభ్యులు ముంతాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ అలీ, లయన్స్ క్లబ్ సభ్యులు సాయి సెట్, చంద్రశేఖర్ ఆచారి, రాజు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం ఫోకస్

- మంత్రి చొరవతో అందోల్ నియోజకవర్గానికి రూ.70 కోట్ల పరిపాలన అనుమతులు

**అందోల్, జూన్ 28, (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపర్చడం, ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా మార్చడం లక్ష్యంగా రూ.70 కోట్లతో మూడు ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. ఈ నిధులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ ప్రాజెక్టులలో భాగంగా సంగుపేట––పోచారం మధ్య పీడబ్ల్యూడీ రహదారి అభివృద్ధి, మిన్పూర్ చౌరస్తా నుంచి ముదిమాణిక్యం వరకు డబుల్ లైన్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.40 కోట్లను కేటాయించారు. అదేవిధంగా మక్తా క్యాసారం నుంచి మునిపల్లి మీదుగా గార్లపల్లి, అల్లాపూర్ వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు మరో రూ.30 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రహదారులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం కానుంది. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించే అవకాశం లభించనుండగా, విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల రాకపోకలు కూడా వేగవంతం కానున్నాయి. అలాగే వర్షాకాలంలో దెబ్బతింటున్న రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో రహదారులే కీలకమనే దృష్టితో ప్రభుత్వం వరుసగా నిధులు కేటాయిస్తోందని, ఈ పనులు పూర్తయితే అందోల్ ప్రాంత ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.


TRANSPORT, ROADS AND BUILDINGS (R.II) DEPARTMENT
ORDER:
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు

- జోగిపేటలో ప్రజలకు అవగాహన కల్పించిన బీఆర్ఎస్ నాయకులు



**అందోలు, జూన్ 28, (ప్రజాజ్యోతి):** పోలియో వ్యాధి నివారణలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. జోగిపేట పట్టణంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం మాట్లాడుతూ, దేశంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం పాల్గొనాలని కోరారు. "చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి తల్లిదండ్రులు గుర్తుంచుకుని, జననం నుంచి ఐదేళ్లలోపు పిల్లలను తప్పనిసరిగా పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, దాసరి దుర్గయ్య, సటికే రాజు మాట్లాడుతూ, పోలియో చుక్కలు వేయించడం ద్వారా పిల్లలను శాశ్వత వైకల్యం నుంచి కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్య శాఖ సిబ్బందికి ప్రజలు సహకరించి, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నార్సింగ్ సాయిబాబ, జంగిలి వెంకటేశం తదితరులు పాల్గొని ప్రజలకు పోలియో చుక్కల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## 16వ వార్డులో విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమం



**అందోలు, జూన్ 28 (ప్రజాజ్యోతి):** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అందోల్––జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎం కవిత, వార్డు మహిళలు, స్థానిక ప్రజలు సమన్వయంతో పనిచేయడంతో కార్యక్రమం విజయవంతమైందన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాలకు ఇదే విధంగా ప్రతి ఒక్కరూ సహకరిస్తే సమాజం మరింత ఆరోగ్యవంతంగా ఉంటుందని కౌన్సిలర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఘనంగా పల్స్ పోలియో, పశువుల ఉచిత టీకాలు వేసిన సర్పంచ్ కాసాని హరీష్

**ప్రజాజ్యోతి పెద్దవంగర జూన్ 28:** పెద్దవంగర మండలం కాన్వయగూడెం గ్రామంలో ఆదివారం సర్పంచ్ శ్రీ కాసాని హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో రెండు ముఖ్యమైన సేవా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం పశువులకు సోకుతున్న ముద్ద చర్మ వాపు వ్యాధి (గాణ) నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించగా, అనంతరం చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యంతో పాటు పశుసంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పశువైద్య, అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. సర్పంచ్ చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి లో గొల్లగూడెం గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పల్స్ పోలియో తప్పని సరి అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడటం సమాజం మొత్తానికి బాధ్యత అని అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో దీ=హా పార్టీ పట్టణ మండల అధ్యక్షులు చీల మలన్న,పెద్దగొల్ల ఆంజనేయులు నజీర్, అక్బర్ హుస్సేన్, లతీఫ్, మల్లేశం , గొల్లగూడెం సర్పంచ్ సర్పంచ్.శ్రీ. మునిగే సుజాత నవీన్ కుమార్ ఉపసర్పంచ్. కొల్కూరి అశోక్ కుమార్. వార్డ్ మెంబెర్స్. వీ. శోభ గోపాల్. సంగీత కళ్యాణ్. అనిత అశోక్. సర్వేశం.దీ=హా పార్టీ గ్రామ అధ్యక్షులు మరియు నర్సిములు. మల్లేష్ నరేష్ అశోక్ సురేష్ భాను శంకరయ్య , వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల తుది బిల్లులపై కొనసాగుతున్న అయోమయం

- అధికారుల మౌనం.. 'డబ్బులు ఎప్పుడు?' అని ఎదురుచూస్తున్న లబ్ధిదారులు



**అందోలు, జూన్ 28 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేసిన లబ్ధిదారులు తుది బిల్లు కోసం నెలలుగా ఎదురుచూస్తున్నారు. అయితే బిల్లుల విడుదలపై అధికారుల నుంచి స్పష్టమైన సమాచారం లేకపోవడంతో లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, "త్వరలో వస్తాయి" అనే సమాధానం తప్ప ఖచ్చితమైన తేదీ మాత్రం చెప్పలేకపోతున్నారని వారు వాపోతున్నారు. గతంలో ప్రభుత్వం జూన్ రెండో తేదీన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ముందే పెండింగ్ బిల్లులన్నీ విడుదలవుతాయని అధికారులు చెప్పినా అయితే అది ఆచరణలో అమలు కాకపోవడంతో లబ్ధిదారులు నిరాశకు గురయ్యారు. ఇళ్ల నిర్మాణం కోసం అప్పులు చేసి పనులు పూర్తి చేసిన కుటుంబాలు ఇప్పుడు తుది బిల్లు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బిల్లుల చెల్లింపుపై సంబంధిత అధికారులను ప్రశ్నించినా స్పష్టమైన సమాధానం రావడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు.

**నిధులు ఎప్పుడు విడుదల అవుతాయి?**

**బిల్లులు ఎప్పుడు ఖాతాల్లో జమ అవుతాయి?**

అనే ప్రశ్నలకు కూడా అధికారులు నిర్దిష్టమైన తేదీ చెప్పలేకపోతున్నారని పేర్కొంటున్నారు. ఇప్పటికే నిర్మాణ సామగ్రి సరఫరాదారుల బిల్లులు, కూలీలకు చెల్లింపులు చేయాల్సి రావడంతో పలువురు లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేసి, లబ్ధిదారుల ఆందోళనకు తెరదించాలని వారు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం కావాలంటే నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు తుది బిల్లులను ఆలస్యం చేయకుండా చెల్లించడం అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అధికారులు బిల్లుల విడుదలపై స్పష్టమైన ప్రకటన చేసి, అయోమయానికి ముగింపు పలకాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమృనాయక తండా పాఠశాలకు క్రివి ఫౌండేషన్ చేయూత



**మరిపెడ,జూన్28(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అమృనాయక తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో క్రివి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి,మౌలిక వసతులను ఆదివారం అందజేశారు. సుమారు రూ.40 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్,వైట్‌బోర్డు,స్కూల్ బ్యాగులు,స్టేషనరీ సామగ్రిని పాఠశాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతప్రభుత్వపాఠశాలల్లోవిద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో క్రివి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలునిర్వహిస్తోందన్నారు. విద్యార్థులు అందించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం గ్రామ సర్పంచ్ శ్రీమతి పద్మ రూప్లా నాయక్ వాటర్ ప్యూరిఫైయర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీబీజీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలి: అల్వాల వీరయ్య



**మరిపెడ,జూన్28(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీజీ రామ్‌జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ్) పథకాన్ని వెంటనే రద్దు చేసి,2006లో అమల్లోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో కొండ ఉప్పలయ్య అధ్యక్షతన ప్రజాసంఘాల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అల్వాల వీరయ్య మాట్లాడుతూ...ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ఉద్దేశంతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకువచ్చిందని ఆరోపించారు. గ్రామీణ పేదలు,వ్యవసాయ కార్మికులకు ఉపాధి భద్రత కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు.వీబీజీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 1న రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మికులు,గ్రామీణ పేదలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న,జిల్లా నాయకులు గుండగాని మధుసూదన్,సీఐటీయూ మండల నాయకులు కొండ ఉప్పలయ్య,మహిళా సంఘం మండల నాయకురాలు పుల్లూరు పద్మ,సంఘం మండల నాయకులు తూము విజయ్, నలబోలు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని సీసీరోడ్డు

- మామూళ్ల మత్తులో అధికారులు
- రెండున్నర ఏళ్లకే సీసీ రోడ్డు పగుళ్ళు
- ఇసుక లేకుండానే మహిళా సమాఖ్యల భవన నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు



**కొండాపూర్ ప్రజా జ్యోతి** గ్రామాలలో అభివృద్ది పేరుతో చేపడుతున్న సీసీ రోడ్డు, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పూర్తిగా గాలికొదిలేశారనే ఆరోపణలు వినివిన్పస్తున్నాయి. నిర్మాణాల్లో అవసరమైన మోతాదులో ఇసుక వినియోగించకుండా కేవలం సిమెంట్, కంకరతో పనులు చేస్తున్నారని స్థానిక నేతలు ఆరోపిస్తున్నారు. దీంతో నిర్మాణాలు పూర్తయ్యే నాటికి పగుళ్ళు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నిర్మించిన రెండున్నర ఏళ్ళకే పగుళ్ళు**

మండల పరిదిలోని గత రెండేళ్ళ క్రితం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్లను ఏర్పాటు చేశారు. అయితే సీసీ రోడ్లలో ఇసుక కు బదులు మొత్తం డస్ట్‌ను ఉపయోగించి నిర్మించారు. దీంతో సీసీ రోడ్డు వేసినా రెండున్నర ఏళ్ళకే పగుళ్ళు ఏర్పడ్డాయి. కేవలం మారేపల్లిలోనే కాకుండా సదరు కాంట్రాక్టర్ వేసినా అన్ని గ్రామాలలోనూ ఇదే పరిస్థితి ఉందని స్థానిక గ్రామాలలో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటేవలే ప్రభుత్వం అన్ని గ్రామాలలో డ్వాక్రా మహిళల సమావేశాల ఏర్పాటుకు భవనాల నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణం ప్రస్తుతం స్లాబ్ వరకు పూర్తి కాగా స్లాబ్‌లోనూ సుక వాడకుండా కేవలం డస్ట్‌ను మాత్రమే వినియోగించారు. ఇదే కాకుండా నిబందనలకు విరుద్దంగా అతి తక్కువ ఖర్చుతో అయినటువంటి సిమెంట్ ఇటుకలతో గోడలను నిర్మించడం విశేషం. గతంలో వేసిన సీసీ రోడ్డుకు సైతం సైడ్ బర్మ్ వేయకపోవడంతో గ్రామాలలో వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





**అధికారుల పర్యవేక్షణ కరువు.**

కాంట్రాక్టర్‌లు తమ ఇష్టారాజ్యంగా నిబందనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న సదరు అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. గ్రామాలలో నిర్మాణాలు చేపడుతున్నప్పుడు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు తమ మాముళ్ళ మత్తుకు అలవాటు పడి జిల్లా కేంద్రానికే పరిమిత మౌతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనుల నాణ్యతను ఎవరూ పర్యవేక్షించకపోవడంతో ప్రజా ధనం వృధా అవుతుందని గ్రామస్థులు అభిప్రాయ పడుతున్నారు. ప్రతి అదికారికి మాముళ్ళు ఇస్తున్నామని ఎవరు వచ్చినా ఇలాగే నిర్మాణాలు చేపడుతామంటూ సదరు కాంట్రాక్టర్ మాట్లాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవడంతో అవసరమైతే పనులను నిలిపివేసి తిరిగి నాణ్యతతో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**లోపాలను సరి చేస్తాం శ్రీనివాస్ రెడ్డి పీఆర్ ఏఈ**

గతంలో వేసిన సీసీ రోడ్డుకు సంబందించి పగుళ్ళ ఏర్పడిన విషయం ఇటేవలే నా దృష్టికి వచ్చింది. తప్పనిసరిగా పగుళ్ళు వచ్చిన దగ్గర వాటిని సరి చేస్తాం. నాణ్యత లేకుండా నిర్మాణాలు చేపడితే తప్పని సరిగా చర్యలు తీసుకుంటాం.మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలలోనూ డస్ట్ కాకుండా ఇసుకను వాడాలి. నాణ్యతను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

## ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

● ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 28: ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ కింద పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా కలెక్టర్ పోలియో చుక్కలు వేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమైందన్నా రు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి కుటుంబం తమ చిన్నారు లను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో



చుక్కలు వేయించాలని కోరారు. ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమన్వ యంతో పని చేయాలని సూచించారు. పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్య రక్షణకు సురక్షితమైనవి, అత్యంత ప్రభావవంతమైనవని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కేంద్రాలకు రాలేని చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తీసుకునే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ గణేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఇతర సంబంధిత వైద్యాధికారు లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నత్నాయపల్లిలో హైనా కలకలం.. లేగదూడ మృతి

● రాత్రి వేళ పాకలో చొరబడి దాడి ● 10 వేల నష్టం.. పాడిరైతు ఆవేదన



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో హైనా (దుమ్ములగొండి) దాడిలో ఒక లేగదూడ మృతి చెందింది. గ్రామస్థులు, అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పాడిరైతు ఉషన్నగారి శ్రీనివాస్ ఆదివారం రాత్రి ఎప్పటిలాగే తన పశువులను పాకలో కట్టేసి ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో అడవి జంతువు పాకలోకి చొరబడి లేగదూడపై దాడి చేయడంతో అది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఉదయం పశువుల వద్దకు వెళ్లిన రైతు.. దూడ మృతి చెంది ఉండటాన్ని గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ సెక్షన్ అధికారి సాయిరాం ఘటనా స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ లభించిన పాదముద్రల ఆధారంగా లేగదూడపై దాడి చేసింది హైనా అని ఆయన స్పష్టం చేశారు. పాలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తనకు, జీవనాధారమైన లేగదూడను కోల్పోవడంతో సుమారు 10 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తగిన నష్టపరిహారం అందించి తనను ఆదుకోవాలని ఆయన కోరారు.

## పల్స్ పోలియో విజయవంతం

● వైద్యాధికారి రమేష్ ● 2,806 మంది చిన్నారులకు వేసిన పోలియో చుక్కలు



కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 28: కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని వైద్యాధికారి రమేష్ తెలిపారు. ఆదివారం మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 పోలియో బూత్‌లు, పోతంశెట్టిపల్లిలో ఏర్పాటు చేసిన ఒక ట్రాన్సిట్ పాయింట్ ద్వారా 0--5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్ర పరిధిలో మొత్తం 2,856 మంది చిన్నారులు



ఉండగా, తొలి రోజు 2,806 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఇంకా చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి సోమవారం, మంగళవారం ఇంటింటికి వెళ్లి ప్రత్యేక బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా హైరిస్క్ ప్రాంతాల్లోని చిన్నారులను చేరుకోవడానికి ప్రత్యేక మొబైల్ టీంను ఏర్పాటు చేసి సేవలు అందించను న్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి

● మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్



మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 28 : పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కోరారు. ఆదివారం మెదక్ పట్టణంలోని 14 ,15వ వార్డు లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం లో వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని, ఒక్క చిన్నారిని కూడా పోలియో చుక్కలకు దూరం చేయొద్దని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# గుంతల రాజ్యం... గుండెకోత

● "ఇది రోడ్డా.. యుద్ధభూమా? చేవెళ్ల ప్రజల కష్టాలు పట్టవా?" ● "విద్యకు, వైద్యానికి ఆటంకం: చేవెళ్ల రహదారి దుస్థితిపై ప్రజాగ్రహం"

అల్లదుర్గం జూన్ 28 (ప్రజాజ్యోతి)
ఒక రోడ్డు.. ఒక గ్రామ అభివృద్ధిని, ఒక తరం భవిష్యత్తును నిర్దేశిస్తుంది. కానీ మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని చేవెళ్ల గ్రామానికి ఆ రోడ్డే శాపంగా మారింది. మండల కేంద్రం అల్లాదుర్గం నుంచి చేవెళ్ల గ్రామానికి వెళ్లే సుమారు 4 కిలోమీటర్ల ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై, కంకర తేలిపోయి, అడుగడుగునా గుంతలతో నిండిపోయింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణం అంటేనే గ్రామస్తులు, వాహనదారులు వణికిపోతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ రహదారికి 15 ఏళ్ల క్రితం తారు రోడ్డు వేశారు. అప్పటి నుంచి కనీస మరమ్మతులు కూడా చేపట్టలేదు. ఏటా వర్షాకాలం వచ్చినప్పుడల్లా తారు కరిగిపోయి, కింద ఉన్న కంకర, మట్టి పైకి తేలింది. ప్రస్తుతం రోడ్డు అనే ఆనవాలు లేకుండా పోయి, బండరాళ్ల దారిలా తయారైంది. ప్రతి ఎన్నికల్లో నాయకులు వస్తారు, రోడ్డు వేయిస్తామని హామీ ఇస్తారు. ఓట్లు వేయించుకొని వెళ్లిపోతారు. మా బాధలు మాత్రం అలాగే ఉన్నాయి. రాత్రి వేళల్లో వాహనాల లైట్ల వెలుతురులో గుంతలు కనిపించక అనేక మంది ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడ్డారు. "గత నెలలో ఓ యువకుడు బైక్‌పై నుంచి పడి కాలు విరగ్గొట్టుకున్నాడు. ఈ రోడ్డు వల్ల ఎన్ని కుటుంబాలు కష్టాల పాలయ్యాయో అని గ్రామస్తులు ప్రశ్నించారు. అల్లాదుర్గం మండల కేంద్రం నుంచి చేవెళ్ల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలకు నరకం చూపిస్తోంది. రోడ్డుపై కంకర తేలిపోయి, అడుగడుగునా గుంతలు ఏర్పడటంతో గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "ఇది రోడ్డా.. వ్యవసాయ క్షేత్రమా అర్థం కావడం లేదు. బైక్ మీద వెళ్తే నడుములు విరిగిపోతున్నాయి. ఆటోలు, కార్లు వెళ్లాలంటే భయపడాల్సి వస్తోంది. అంబులెన్స్ వచ్చేలోగా రోగి ప్రాణం పోతుంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం దగ్గరపడుతుండటంతో గుంతల్లో నీరు నిలిచి పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఏళ్ల తరబడి ఈ రోడ్డు ఇలాగే ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి, యుద్ధప్రాతిపదికన రహదారికి మరమ్మతులు చేపట్టాలని, ప్రజలు కోరుతున్నారు. "మా బాధలు పట్టించుకునే నాథుడే లేడా?" అని ప్రశ్నిస్తున్నారు.



## పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 28 : పోలియో రహిత సమాజ నిర్మాణాని కి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అందరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. చిన్నారుల ఆరోగ్య వంతమైన భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలే రక్షణ కవచమని అన్నారు. జిల్లాలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లి దండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలి





నంగునూర్ జూన్ 28(ప్రజా జ్యోతి)
మండల పరిది లోని గట్లమల్యాల, వర్షాభావ పరిస్థితులు తొలగి, రైతులకు అనుకూలంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ఆదివారం నాడు సర్పంచ్ నగేష్ ఆధ్వర్యంలో గట్లమల్యాల గ్రామంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, జలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు పవిత్ర జలాలతో అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంగే నరేష్, ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, మార్కెట్ డైరెక్టర్ గాండ్ల రమేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎర్ర బాబు, బత్తుల కనకయ్య ,దామోదర్, కృష్ణమూర్తి, జయరాములు, రాజ మల్లయ్య, రాజేశం, కనకయ్య, చింతం రాజు, నరసయ్య, రాజయ్య, సత్తయ్య, తిరుపతి, రాజు, సతీష్ సుదర్శన్, స్వామి, యాదగిరి, వెంకటి, అశోక్, రవీందర్ గ్రామ అయ్యవార్లు బ్రహ్మానందం, కృష్ణమాచారి,గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.



## ప్రజలంతా సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలి

● భక్తంజనేయ స్వామి దేవాలయ పునః ప్రతిష్టా కార్యక్రమం జరగడం సంతోషం
● మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



నంగునూరు జూన్28 (ప్రజా జ్యోతి):-
ఆంజనేయ స్వామి అనుగ్రహం తో ఈ యేటావర్షాలు సమృద్ధిగా కూరవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. నంగునూర్ మండల కేంద్రం లో శ్రీ భక్తంజనేయ స్వామి పునః ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ సంవత్సరం కరువు అంటున్నారని ఆంజనేయ స్వామి అనుగ్రహం తో కరువు ను ప్రాలద్రోలి వర్షాలు సమృద్ధిగా కురావాలని ప్రార్థించారు.. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఎన్నో ఏళ్ల దేవాలయం భక్తంజనేయ స్వామి దేవాలయ పునః ప్రతిష్టా కార్యక్రమం జరగడం సంతోషమని చెప్పారు.. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షంచారు.. భవిష్యత్ లో నంగునూర్ అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా స్వామి ని దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నారు.





## ఎల్‌నీనో ఎఫెక్ట్..

● ఎండల ఎటాక్..!
● వర్షాల జాడ లేక రైతుల అగచాట్లు



కొండపాక, జూన్ 28: (ప్రజా జ్యోతి):- రోహిణి, మృగశిర, ఆరుద్ర కార్తెలు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండటం, ఎల్ నీనో ప్రభావం కొనసాగుతుండటంతో పలుచోట్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోంది. దీంతో సాగు పనులు ఆలస్యమవగా, ఇప్పటికే విత్తనాలు వేసిన రైతులు మొలకలు రాక నష్టపోయే పరిస్థితి నెలకొంది. చెరువులు, కుంటలు నిండకపోవడంతో భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడుతోంది. బోర్లు ఎండిపోవడం, తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాభావంతో పశుగ్రాసం కొరత ఏర్పడే ప్రమాదం కూడా కనిపిస్తోంది. వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎల్ నీనో ప్రభావం వల్ల రుతుపవనాల చురుకుదనం తగ్గి, వర్షాలు అసమానంగా కురిసే పరిస్థితులు ఏర్పడతాయి. దీంతో పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటల సాగు ఆలస్యమైతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. రైతులు ఒకేసారి విత్తనాలు వేయకుండా, స్థిరమైన వర్షాలు కురిసిన తర్వాతే సాగు పనులు ప్రారంభించాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే తక్కువ వ్యవధిలో పండే పంటలు, పొడి పరిస్థితులను తట్టుకునే వంగడాలను ఎంపిక చేసుకోవాలని సూచిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడితేనే రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అప్పటి వరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## గాయాల గురైన యువకుడు చికిత్స పొందుతూ మృతి

కొండపాక జూన్ 28 (ప్రజా జ్యోతి):- రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన నీల అనిల్(24) అనే యువకుడు మోటార్ సైకిల్ పై నాగిరెడ్డిపల్లి లోని తన సోదరి ఇంటికి శుక్రవారం వెళ్లాడు. తిరిగి అదే రాత్రి సిద్దిపేటకు బయల్దేరి వస్తున్న క్రమంలో మర్పడగ శివారులోని మలుపు వద్ద అదుపుతప్పి చెట్ల పొదల్లో పడిపోయి స్పృహ కోల్పోయాడు. శనివారం తెల్లవారుజామున రోడ్డు వెంట వెళ్తున్న వారు అక్కడ పడి ఉన్నది గమనించి అంబులెన్స్ సమాచారం ఇచ్చి సిద్దిపేట ఆసుపత్రికి పంపించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదు ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఆయన మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మండలంలో పల్స్ పోలియో

కొండపాక జూన్ 28( ప్రజా జ్యోతి):-
కొండపాక మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు . ఆయా గ్రామాల్లో సర్పంచులు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం కోసం ప్రత్యేక కేంద్రాలను ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసింది. కొండపాక మర్పడగ, సిరసనగండ్ల వెలికట్ల దుద్దెడ తదితర గ్రామాల్లో సర్పంచ్లు పిల్లలకు చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## బొంపల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభించిన సర్పంచు విజయ పవన్ యాదవ్



**దోమ జూన్ 28 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ఎన్ఆర్‌జిఎస్ 5 లక్షల నిధులతో సీసీ రెండు ప్రారంభించడం జరిగింది. ఈ రోడ్డు మెయిన్ చౌరస్తా నుంచి తండాకు కలుపుతుంది. గత 20 సంవత్సరాలు గా నిరుపయోగంగా ఉన్న ఈ రోడ్డు ను సర్పంచ్ శ్రద్ధతో గ్రామ ప్రజల సహకారంతో ఈ సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ.. సీసీ రోడ్ల వల్ల గ్రామ అభివృద్ధి తో పాటు కాలుష్యాన్ని దుమ్ము దూళి నుండి రక్షించడం జరుగుతుందని, నిత్యం ఈ రోడ్లో మెయిన్ రోడ్డు నుండి తండ వరకు వెళ్ళే ప్రజలకు మేలు జరుగతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవడంతో ప్రజలు హర్ష వ్యక్తం చేస్తూ సర్పంచ్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ పవన్ యాదవ్, గ్రామ సెక్రెటరీ మీనా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు అంతి రెడ్డి, పవన్ యాదవ్, వార్డ్ నెంబర్ రియాజ్, ప్రవీణ్ యాదవ్, బాల్రాజ్, మల్ రెడ్డి,ఖలీమ్ ఖాన్, షేర్ ఖాన్,బలిజ రమేష్, ఎన్కెపల్లి వెంకటయ్య,రమేష్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

- పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత
- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో కొత్తూరులో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సుదర్శన్ గౌడ్





**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి) :** పోలియో రహిత సమాజని ర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 0-5 ఏళ్ల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియోను నిర్మూలించవచ్చని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జనార్దన్ చారి,కర్రోల సురేందర్, చింత సాయి తేజశ్వర్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,గోవిందు నాయక్, ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## 5 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి : జంపన ప్రతాప్





**బోయినపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా నిలబెట్టడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. పక్షవాతం కలిగించే భయంకరమైన పోలియో వైరస్ నుంచి చిన్నారులను రక్షించే అత్యంత సురక్షితమైన, ఉచిత మందు పోలియో చుక్కలేనని ఆయన పేర్కొన్నారు. పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లిలో డాక్టర్ సుష్మ పర్యవేక్షణలో సుమారు 24 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని డిస్పెన్సరీ, మహాత్మా నగర్, ఏడుగుడుల దేవాలయం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను జంపన ప్రతాప్ సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుష్మ మాట్లాడుతూ, గతంలో పిల్లలకు సాధారణ టీకాలు (రొటీన్ వ్యాక్సినేషన్) వేయించినప్పటికీ, పల్స్ పోలియో కార్యక్రమంలో ఇచ్చే అదనపు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ చుక్కలు పిల్లలకు పోలియో వ్యాధిపై సంపూర్ణ రక్షణ కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మిత, దాఫేదార్ గణేష్, బచ్చన్ రాజు, ముకేశ్, శశి, వరప్రసాద్, రాజు, ప్రేమ్, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు

## నిండైన జీవితానికి..రెండు చుక్కలే బలం

- మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు
- పాలకవర్గంతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ శ్రీరాములు







**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి) :** నిండైన జీవితానికి..రెండు చుక్కలే బలమని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బోకుల శ్రీరాములు,ఉప సర్పంచ్ రాములు గౌడ్,వార్డు సభ్యులు బోకుల రాజు, దయ్యాల శ్రీను హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..05 ఏళ్లలోపు చిన్నారులందరూ పల్స్‌పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పల్స్ పోలియో ఎంతో కీలకం



కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ

**పరిగి, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, దేశాన్ని పోలియో రహితంగా నిలుపుకోవాలంటే ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో నివారణలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని తెలుపుతూ, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి



చేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, మాజీద్, ఖదీర్, చాంద్ పాషా, అంజద్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆషా వర్కర్లు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి : చైర్‌పర్సన్ రజిత వెంకటేష్





- పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**పరిగి, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వివిధ డే కేర్ సెంటర్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ఆమె సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రెండు చుక్కలు చిన్నారి జీవితానికి రక్షణ కవచం" అని అన్నారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తల్లిదండ్రులంతా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## "నిండు ప్రాణానికి రెండు చుక్కలు"

కోలుకుంద, కేసారం గ్రామాల్లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం





**మోమిన్ పేట్ జూన్ 28 (ప్రజా జ్యోతి) :** మోమిన్‌పేట్ మండలంలోని కోలుకుంద మరియు కేసారం గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కోలుకుంద గ్రామంలో రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, గ్రామ సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నిండు ప్రాణానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి తల్లిదండ్రులు గుర్తుంచుకుని ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. అదే విధంగా కేసారం గ్రామంలో గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోలుకుంద గ్రామ ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు శంకర్, బిచ్చప్ప, కాసిం, నాగమణి, రాజమణి, స్వరూప, గ్రామ పెద్దలు సంగమేశ్వర్, రాచయ్య, కుద్బుద్దీన్, అబ్దుల్, ఏసప్ప తదితరులు పాల్గొన్నారు. కేసారం గ్రామంలో ఉప సర్పంచ్ మంజుల ప్రభు, అబ్బాస్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రెండు గ్రామాల్లోనూ తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

- మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ - పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- సిద్దాపూర్ నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎస్ కే కాజా (ఎస్ కే ఆర్)
- సిద్దాపూర్ నూతన కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ అధ్యక్షుడిగా గుండమోని శివ
- మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ
- నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు





**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సిద్దాపూర్ నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎస్ కే కాజా అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎస్కే కాజా,ఉపాధ్యక్షులుగా గుండమోని అంజయ్య,వర్కింగ్ అధ్యక్షులుగా మొండి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా దుబ్బల భీమయ్య, కార్యదర్శి యాదగిరి, మోహన్, సహ కార్యదర్శి గుత్తి లింగం, ప్రచార కార్యదర్శి మూసాఖాన్,కోశాధికారి అక్బర్ ఖాన్,అలాగే యూత్ కమిటీ అధ్యక్షుడిగా గుండమోని శివ, ఉపాధ్యక్షులుగా విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శి రాశుల నవీన్, సహ కార్యదర్శి ఎండి బందేల్లి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్.కె కాజా మాట్లాడుతూ.. తనకు గ్రామ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి,మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా ప్రతి కార్యకర్తను సమానంగా గౌరవిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఎస్.కె కాజా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసు నాయక్,మాజీ ఎంపిటిసి రాశల జంగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రక్ష

- పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించండి
- మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి
- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ నరసింహారెడ్డి





**కొత్తూర్ జూన్ 28 (ప్రజాజ్యోతి) :** రెండు పోలియో చుక్కలు వేయించండి.. నిండు జీవితాన్ని నిలపండి అని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదేల్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. రెండు చుక్కలు నిండు జీవితాన్ని కాపాడుతుందని, అంగ వైకల్యం నుంచి దూరంగా ఉంచుతుందని ఆయన చెప్పారు. చిన్నారులకు అంగవైకల్యం ప్రాప్తిస్తే జీవితాంతం ఆ వ్యక్తి, కుటుంబం బాధపడాల న్నారు. మానసికంగా క్షోభను అనుభవించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

ఇందుకోసం చిన్నారులకు సమయానుసారం ఇమ్యునైజేషన్ చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జయేందర్ రెడ్డి, పాపిరెడ్డి, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి పెంటారెడ్డి, మాత్మ రెడ్డి, ఆశ వర్కర్ నవనీత, అంగన్వాడి టీచర్ సువర్ణ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఓటర్ జాబితా ఎస్ఐఆర్ పత్రాల పంపిణీ



**మోమిన్ పేట్ జూన్ జూన్ 28 (ప్రజా జ్యోతి) :** ఓటు ప్రత్యేకత ముఖ్యమని ఎల్ వో వెంకట్ రెడ్డి వార్డ్ సభ్యులు మహమ్మద్ అప్సర్ పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలోని మోమిన్ పేటలో ఎస్ఐఆర్ ప్రక్రియల భాగంగా 73వ బూత్ లో ఇంటింటికి తిరిగి ఫామ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మహమ్మద్ అప్సర్ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకుని అధికారులు అడిగే విధంగా ఎస్ ఐ ఆర్ ఫామ్ పూర్తిగా నింపి బిఎల్ఓ గారికి అందజేస్తే ప్రతి ఓటు భద్రంగా ఉంటుందని తెలిపారు. ఓటు తప్పు ఒప్పులను గుర్తించి గ్రామంలో ఉంటూ నగరంలో ఓటును సద్వినియోగం చేసుకున్న వారు ఎవరైనా ఉంటే ఈ ఎస్ ఐ ఆర్ ద్వారా వారి ఓటును రద్దు చేయబడుతుందన్నారు ఎక్కడైనా ఒకే చోట ఓటును సద్వినియోగం చేసుకునేలా ఎస్ఐఆర్ కరపత్రాల ద్వారా గుర్తించబడుతుందన్నారు గ్రామంలో ఉంటూ వేరే దగ్గర ఓటు సద్వినియోగం చేసుకునే వారి ఓటు రద్దు చేయబడుతుందని అన్నారు ఓటర్ వివరాలు చెక్ చేసి చనిపోయిన వారి పేర్లను తొలగించడం జరుగుతుందన్నారుఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటును గుర్తించిఇంటింటికి తిరిగి ఎస్సార్ పత్రాలను అవగాహన కలిపి పంపిణీ చేశారు.

## దోమ పాల సంఘం చైర్మన్‌గా వార్ల లలితమ్మ ఏకగ్రీవ ఎన్నిక



**దోమ జూన్ 28 (ప్రజాజ్యోతి) :** దోమ మండల కేంద్రంలో గల పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నిర్వహించిన డైరెక్టర్ ఎన్నికలో లక్కీ డ్రా నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మున్నూరు భారతమ్మ గెలుపొందారు. మొత్తం 10మంది డైరెక్టర్లు ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 8మంది మద్దతు దారులు కలిసి చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వార్ల లలితమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్‌బీ నగర్ సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఎల్.బి.నగర్ సంక్షేమ సంఘం వినతి





**బోయిన్‌పల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి లోని లాల్ బహదూర్ నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, రాత్రి వేళల్లో కొందరు గంజాయి సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ మహిళలు, స్థానికులను భయాందోళనలకు గురిచేస్తున్నారని, అలాంటి వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గతంలో ఓల్డ్ బోయిన్‌పల్లి నుండి మెహదీపట్నం వరకు నడిచిన 49ఎం/26ఎం బస్సు సర్వీసును నిలిపివేయడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాణిగంజ్--1 డిపో అధికారులతో మాట్లాడి ఆ బస్సు సర్వీసును యథావిధిగా పునరుద్ధరించాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు. నీటి సరఫరా శాఖ అధికారులు రెండు సంవత్సరాలకు ఒకసారి భారీ మొత్తంలో నల్లా బిల్లులు వసూలు చేయడం వల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని, ప్రతి ఇంటికి నల్లా మీటర్లు అమర్చి ప్రతినెలా బిల్లులు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎల్‌బీ నగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు ప్రధాన సమస్యలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కోరారు. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. లూయిస్, ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ (నిరంజన్), ప్రధాన కార్యదర్శులు సతీష్ గౌడ్, రామేశ్వర్, సంయుక్త కార్యదర్శులు సింహం, భాస్కర్, కోశాధికారులు బాలకృష్ణ, వేణు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు వినయ్, శివశంకర్, సలహాదారులు యాదగిరి, ఉమాపతి, మురళి, శంకరయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి.

-రాజ్యాంగ విలువలను కాపాడుతూ బహుజన సమాజం ఐక్యంగా ముందుకు సాగాలి.

-,ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు బత్తుల నరేష్.

జగిత్యాల , జూన్ 28,(ప్రజాజ్యోతి ). జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేష నల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బత్తుల నరేష్, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పేరు కేవలం స్మరించుకోవడానికే కాకుండా ఆయన చూపిన మార్గాన్ని ఆచరణలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అణగారిన, వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ద్వారా సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి రక్షణ కవచమని, దానిని




పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్యే ప్రధాన ఆయుధమని, యువత చదువుతో పాటు రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. బహుజన సమాజం కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి సామాజిక మార్పుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డిక్కీ జిల్లా కో–ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక న్యాయానికి పునాది వేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి దిక్సూచిగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాన హక్కులు, స్వాభిమానం, ఆత్మగౌరవం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ భావజాలాన్ని గ్రామాలు, పట్టణాల స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఇంటికి చేర్చడం, యువతలో సామాజిక బాధ్యత పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి , సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య, దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమల్ల ఆనంద్ ప్రవీణ్ కుమార్, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ గొడిసెల అశోక్ రాజ్, భారతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, జిల్లా దళిత సంఘాల సీనియర్ నాయకులు దుమాల గంగాధర్, సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, రుద్ర మనోహర్, దాసండ్ల కమలాకర్, సంకె మహేష్, కిష్టంపేట మాజీ సర్పంచ్ జాన గోపి, లక్ష్మణ్,చిర్ర రవి, దేవి అంజి, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోహన్ రావుపేట్ లో పల్స్ పోలియో విజయవంతం

(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 28)
కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరికెల్ల లతికా నరేష్
ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని పోలియో రహిత ,ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా వెంకటేష్, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేట్‌లో 91 శాతం పల్స్ పోలియో లక్ష్యం పూర్తి

కథలాపూర్, జూన్ 28(ప్రజాజ్యోతి):
మండలంలోని అంబారిపేట్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వ హించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ వేముల లక్ష్మి గంగరాజం, ఉపసర్పంచ్ కరిపె సత్యనారాయణలతో కలిసి వైద్యాధికారి



డా. రచన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబారిపేట్ ఓల్డ్ పరిధిలో 2,075 మంది 0–5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉండగా, సాయంత్రం వరకు 1,888 మంది చిన్నారులకు చుక్కలు వేసి 91 శాతం లక్ష్యాన్ని సాధించారు. మిగిలిన చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి తిరుమల శ్రీధర్, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఫార్మసిస్ట్ రెహమాన్, స్టాఫ్ నర్స్ విజేత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై అవగాహన కల్పించిన సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్.

జగిత్యాల, జూన్ 28,(ప్రజా జ్యోతి).
ఎన్యూమరేషన్ ఫారాలు పూరించడం ఓటర్లకు ఇబ్బందికరంగా మారుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియే



షన్ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి వివిధ సంఘాల ప్రతినిధులకు ఫారాలు నింపే విధానంపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్యూఆర్ కోడ్‌తో ముద్రితమైన ఈ ఫారాల్లో చిన్న తప్పు జరిగినా ఓటు విషయంలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. నియోజకవర్గం, భాగం సంఖ్య, క్రమ సంఖ్య, బంధుత్వం వంటి వివరాలను సరిగా ఎలా నమోదు చేయాలో సూచించారు. 2002 ఓటర్ల జాబితాలో ఉన్నవారికి, తాజా ఓటర్ల జాబితాలో నమోదైనవారికి ఒకే రకమైన ఫారం ఇస్తున్నప్పటికీ, అందులో వివరాలను వేర్వేరుగా నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అవగాహన లేక చాలామంది ఫారాలు నింపడం లేదని, ముఖ్యంగా ఎపిక్ నంబర్ ఎలా తెలుసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాంటి వారికి ఫారాలు నింపే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, సత్యనారాయణ, బాలయ్య, ఎం.డి. యాకూబ్, యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దొనూరి భూమచారి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగము జలజ, పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

ఇల్లంతకుంట జూన్ 28(ప్రజజ్యోతి)
నేడు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను గ్రామ సర్పంచ్ M.రాజు సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ M.రాజు మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని,



గ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, అంతటి శ్రీకాంత్ గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తీగల పుష్పలత, నాయకులు కొట్టె వెంకన్న, ఆకుల చంద్రయ్య, కునబోయిన దేవయ్య, మామిడి రజినీకాంత్, ఎర్రోజు రవితేజ, (HEO) వెంకటరమణ, (ANM) స్వప్న, ఆశా వర్కర్లు G.లక్ష్మీ, S.లక్ష్మీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హామీ నెరవేర్చిన ఆది శ్రీనివాస్ - భీమారానికి తహసిల్దార్ భవనం మంజూరు.

భీమారం మండలం, జూన్ 28,(ప్రజాజ్యోతి). భీమారం మండల కేంద్రానికి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన తహసిల్దార్



(ఎమ్మార్వో) భవనం కల సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో రూ. 2.25 కోట్ల నిధులు మంజూరై, నూతన తహసిల్దార్ భవనం నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా భీమారం ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తూ, భీమారం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకత్వం వల్లే ఈ భారీ నిధులు సాధ్యమయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఈ నూతన భవనం కీలకంగా మారనుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. "అడిగితే కాదు.. అడగకముందే అభివృద్ధిని అందిస్తున్న నాయకత్వం" అంటూ ఆది శ్రీనివాస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పుల్లూరి ఉమారాణి–దేవయ్య, సర్పంచులు బొమ్మెన ప్రశాంత్, కానుగంటి శ్రీనివాస్, ఇట్టేడి రాయరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, సభ్యులు పల్లి భీమయ్య, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నర్సయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు ముంజ కిషన్, మైనారిటీ సెల్
అధ్యక్షుడు ఎండి సయ్యద్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ భూరం అరుణ్, మాజీ సర్పంచులు ఉత్కం శంకర్ గౌడ్, వంగ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేటలో స్వచ్ఛ భారత్‌కు గ్రామస్తుల శ్రమదానం

గంభీరావుపేట జూన్ 28 ( ప్రజా జ్యోతి):
గంభీరావుపేట మండలం మల్లయ్య పేట గ్రామంలో పరిశుభ్రమైన గ్రామం – ఆరోగ్యకరమైన సమాజం అనే నినాదంతో మల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ చేకుటి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గ్రామ ప్రజలు ముందుకు కదిలారు. స్వయంగా తమ ఇంటి ముందున్న మురుగు కాలువలకు ప్రక్క కున్న చెట్లు ను ఎవరి ఇంటి



ముందు వారే శుభ్రం చేసుకుని ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయాన్నే చేతిలో ఊడ్చే చీపుర్లు, పారలు పట్టుకుని వీధుల్లోకి వచ్చిన ప్రజలు, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామస్తుల ఈ కృషితో మల్లారెడ్డిపేటలోని ప్రధాన వీధులన్నీ సరికొత్తగా మారాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామ సర్పంచ్ చేకుటి మహేష్ మాట్లాడుతూ, మొక్కలకు ప్రాధాన్యత నిస్తూ, పరిసరాలను అద్దంలా తీర్చిదిద్దినారు
గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత. అందరూ కలిసి శ్రమిస్తేనే మన గ్రామం ఆరోగ్యంగా ఉంటుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపడతాం సర్పంచ్, మరియు గ్రామస్తులు తెలిపారు.

## లోకకళ్యాణం కోసం విశ్వహిందూ పరిషత్‌ఆధ్వర్యం లో యజ్ఞం

వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి.
గత కొన్ని రోజులుగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, లోక కళ్యాణం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం



సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ భగవంతు రావు నగర్‌లోని గాయత్రి మాత ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక యజ్ఞం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య హోమాన్ని నిర్వహించగా, విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వేములవాడ పట్టణ అధ్యక్షులు పల్లె శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గోపాల్, చందనము రాజేష్, ఉపాధ్యక్షులు చేకుర్తి నవీన్,అజయ్ విశాల్, సహ కార్యదర్శి పుల్లూరిఆంజనేయులు, సామాజిక సమరసత ప్రముక్ జక్కం శివప్రసాద్, బజరంగ్దళ్ సహ సంయోజక్ హర చారి శ్రీరామ్ శర్మ,సాయి కృష్ణ, జిల్లా సహ కార్యదర్శిలు గడప కిషోర్ రావు, నాగులరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పంటలు సమృద్ధిగా పండించి సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం,ఆరోగ్యం,ఆయురారోగ్యాలుకలగాలనిగాయత్రిమాతను ప్రార్థించినట్లు తెలిపారు.

## విత్తనం పడింది... చినుకుల జాడేది...?

### ఎల్ నినోతో రుతు పవనాల ఆలస్యం మురిపించి పోతున్న వరుణుడు..

కొనరావుపేట, జూన్.28(ప్రజాజ్యోతి)
ఆది నుంచి అన్న దాతకు ఆకాశానికి సంబంధం ఉంది. ఎందుకంటే రైతన్న విత్తనం వేసే ముందు విత్తనం వేసిన తర్వాత కూడా అన్నదాత ఆకాశాన్ని తలెత్తి చూస్తాడు. తొలకరి జల్లు పులకరింపు జరిగితే విత్తినం విత్తనాలు ఆకాశాన్ని చూస్తున్న అన్నదాత మొలకెత్తి పుడమి పులకరిస్తుందేమోనని అన్నదాత ఆశతో చూస్తాడు. రోహిణి కార్తి ప్రారంభం కాగానే రైతులు పత్తి విత్తనాలు విత్తడం ప్రారంభించారు. ప్రతి రైతు తొలకరి జల్లులు కురుస్తాయి విత్తిన విత్తనం మొలకెత్తి అంకురమై ఆవిర్భవిస్తుందన్న ఆశతో పత్తి విత్తనాలు 90శాతం రైతులు నాటారు.

ఆకాశాన్ని చూస్తున్న అన్నదాత :
అన్నదాత పత్తి విత్తనమైతే విత్తాడు కాని.. తొలకరి జల్లుల జాడ కరువైంది. మే 25 న రోహిణి కార్తి ప్రారంభం కాగానే అత్యధిక ధర కలిగిన పత్తి విత్తనాలు తెచ్చి రైతు విత్తనం విత్తాడు. కాని గత 25 రోజులుగా ఒక్క చినుకు జాడ లేదు. దాంతో విత్తిన విత్తనం మొలకెత్తు తుందా లేదా అన్న ప్రతి రోజు మొగులుకు మొకం బెట్టి చూస్తున్నాడు రైతు. ఒక్కో విత్తనం ప్యాకెట్ కు రూ. 900 పెట్టి కొనుగోలు చేసి, కూలీలకు ఒక్కొక్కరికి రూ.400 కూలి, ట్రాక్టర్ దున్ని నందుకు ఖర్చు ఇలా పెట్టుబడి మీద పడుతుందేమో నని అన్నదాత ఆవేదన చెందుతున్నాడు. గత యేడు అటోఇటో తొలకరి వర్షాలు సమయానికి పడి విత్తనాలు మొలకెత్తాయి. కాని నేడు రోహిణి కార్తి పోయి మృగశిర కార్తి అంతిమ దశకు చేరుకన్నా ఒక్క చినుకు జాడ లేక అన్న దాతలో విత్తనాలు వృధా అవుతాయేమో నని ఆందోళన చోటు చేసుకుంది. కోనరావుపేట మండలంలో మొత్తం 28 గ్రామాల్లో. రైతులు పత్తి పంటను పలు ప్రయోజనాలనాశించి సాగు చేశారు. గత ఖరీఫ్ సీజన్ లో రైతాంగం వరి , పత్తి వేయిల ఎకరాల విస్తీర్ణంలో సాగు



చేశారు. అయితే నైరుతి రుతు పవనాలు ఎప్పటి లాగే కేరళలో ప్రవేశించి నప్పటికీ తెలంగాణ చేరడంలో ఎల్ నినో ప్రభావం చూపింది. ఈ యేడు ఖరీఫ్ సీజన్ లో రైతుకు ఆరంభంలోనే ఆవరోధం ఏర్పడినట్టు విత్తనాలు వేసిన వర్షాలు లేకపోవడంతో రైతులు కాలం కరుణిస్తుందా లేదా అని ఆకాశం వైపు అలుపెరుగక చూస్తున్నారు.

ఎల్ నినోతో రుతుపవనాల ఆలస్యం:
పసిఫిక్ మహా సముద్రంలో సముద్ర ఉపరి తల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరిగే ఒక వాతావరణ విషయం. దీని ప్రభావం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వర్షపాతంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటాయి. భారత దేశంలో ఇది నైరుతి రుతుపవనాలను బలహీన పరిచి కరువు, వర్షాభావ పరిస్థితులకు దారి తీస్తుంది. ఎల్ నినో సమయంలో రుతుపవనాలు ఆలస్యం అవ్వడం, తక్కువ వర్షాలు కురువడం జరుగుతుంది. వరి, పప్పు దాన్యాలు, నూనెగింజలు వంటి వర్షాధార పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ పరిశోధకులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

## వేములవాడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసిన విప్

వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి. జిల్లా వ్యాప్తంగా నేడు 391 కేంద్రాల్లో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసాం..పోలియో మహమ్మారి బారిన పడకుండా చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు తల్లిదండ్రులకు వేయించాలి పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత అవసరం చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి నేడు పోలియో చుక్కలు వేసుకొని వారికోసం రేపు ఎల్లుండి ఆశ వర్కర్లు , ఏఎన్ఎం లు, సంబంధిత శాఖ వారు ఇంటికి వచ్చి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన వారిని గుర్తించి వారికి కూడా పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది కొన్ని ప్రాంతాల్లో హై రిస్క్ కేంద్రాలను గుర్తించి వాడి ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది ప్రతి ఒక్కరు



కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి.. ప్రజా ప్రతినిధులు సామాజిక బాధ్యతగా దగ్గరుండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వైద్య ఆరోగ్యశాఖలో పెను మార్పులు తీసుకువస్తున్నారు ప్రజా ప్రభుత్వంలో పేదవారికి ఉచిత ఆరోగ్యం అందేలా నూతన ఆసుపత్రుల నిర్మాణాన్ని చేపడుతున్నాం జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకునే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది ఎల్ఓసిల ద్వారా అనేకమందికి ప్రాణాంతక వ్యాధుల నుండి చికిత్స అందించి కాపాడడం జరిగింది అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది.

## ఎల్లారెడ్డిపేట మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన వివిధ గ్రామాల సర్పంచులు...

ఎల్లారెడ్డిపేట జూన్ 28(ప్రజజ్యోతి)
నేడు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు బస్టాండ్ ఆరోగ్య కేంద్రాలలో ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను గ్రామ సర్పంచులు సుభాష్ రమేష్ గీతాంజలి సరోజ నర్సింలు దేవేందర్ కిషన్ రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, గ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ సూపర్వైజర్ ఏఎన్ఎం వర్కర్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్పర్సన్

చొప్పదండి, జూన్ 28 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మున్సిపాలిటీ పరిధి లోని కేంద్రాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్




పోలియో చుక్కలు వేశారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని, 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.పోలియోను పూర్తిగా నిర్మూలిద్దామని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో 8 పోలియో కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కీర్తన,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వందనం గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు



**చింతకాని జూన్ 28 ప్రజాజ్యోతి :** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలంలోని వందనం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు ప్రారంభించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు మాట్లాడుతూ,"పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలి. ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చు.ఒక్క చిన్నారిని కూడా ఈ కార్యక్రమానికి దూరంగా ఉంచకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలి" అని సూచించారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం చిన్న శంకర్రావు,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.కే.మోయిన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉద్దండ, వార్డు సభ్యులు లకావత్ సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. పోలియో నిర్మూలన లక్ష్యాన్ని సాధించడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగడంతో గ్రామ ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు.

## రెండు చుక్కలతో వికలాంగత్వానికి చెక్

● కౌన్సిలర్ దోర్నాల శిరీష-వెంకటరవి



**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష-వెంకటరవి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ దోర్నాల శిరీష వెంకట రవి మాట్లాడుతూ, "చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకం. ప్రతి తల్లిదండ్రి ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి. రెండు చుక్కలతో చిన్నారులను జీవితాంతం వికలాంగత్వం నుంచి కాపాడవచ్చు. ఆరోగ్యవంతమైన భావితరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ఆరోగ్యవంతమైన సమాజ
## స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** రేపటి సమాజ నిర్మాతలు నేటి బాలలే,అటువంటి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పించడం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు.ఆదివారం మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లిందలపాడులో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రపంచ దేశాలన్నీ పోలియో రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాయి. మన దేశంలో కూడా ఈ లక్ష్యాన్ని వంద శాతం సాధించేందుకు ప్రభుత్వం పకడ్బందీగా పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 0 నుండి 5 ఏళ్ల లోపు వయస్సు గల ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అన్నారు.ఏ ఒక్క బిడ్డ కూడా చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదు,పట్టణంలోని ప్రతి గడపకూ మన సిబ్బంది చేరుతున్నారు.తల్లిదండ్రులు తమ బిడ్డకు గతంలో చుక్కలు వేయించినప్పటికీ, ఈసారి కూడా తప్పనిసరిగా కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలి అన్నారు.శారీరక,మానసిక దృఢత్వం ఉన్న బాలలే రేపటి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. పోలియో వంటి వ్యాధులు దరిచేరకుండా చూడటం ద్వారా మనం వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును బహుమతిగా ఇవ్వవచ్చు అని తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం కేవలం ఆరోగ్య శాఖ బాధ్యత మాత్రమే కాదు,ఇది ఒక సామాజిక బాధ్యత.ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వార్డు కౌన్సిలర్లు మరియు ప్రజలందరూ సమన్వయంతో పనిచేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు, కౌన్సిలర్ బెజ్జం రాజు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి ఘన ప్రారంభం

● చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి, జూన్ 28,ప్రజాజ్యోతి:** దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని టేకులపల్లి మండలంలో ఘనంగా ప్రారంభించారు.ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డులోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ పోలియో పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని అన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్న తీరును ఆయన అభినందించారు. అదేవిధంగా మండలంలోని మొక్కంపాడు గ్రామపంచాయతీ లో కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోత్ సురేష్, ఉపాధ్యాయుడు రవి కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో ఉదయం నుంచే చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారిని కూడా మినహాయించకుండా పోలియో చుక్కలు వేయించాలని వైద్యాధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర ఆరోగ్య కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ముత్యాలంపాడు కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, సర్పంచ్ పూల్ బంతి, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, కోరం సురేందర్, కోయగూడెం సర్పంచ్ కోరం బోసు, రాందాస్ నాయక్, కాలే ప్రసాద్, శివలాల్, లింబియా రవి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి పున్నమయ్య, సూపర్వైజర్ కౌసల్య, ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, నర్సింగ్ ఆఫీసర్ సుస్మిత, అంగన్వాడీ సూపర్వైజర్లు నిర్మల, లక్ష్మి, పద్మ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్త సత్యవతి, ఆశా కార్యకర్తలు బానోత్ మంగమ్మ,భాయమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగగా, గ్రామానికి చెందిన మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ కాదు రైతులకు క్షమాపణ సభ పెట్టాలి

● రేవంత్ సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంలో విఫలమైంది ● మిగిలిన రైతు భరోసా పంట కొనుగోలు బకాయిలను వెంటనే విడుదల చేయాలి ● బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ డిమాండ్



**చింతకాని, జూన్ 28 ప్రజాజ్యోతి :** మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం నామారం-మత్కేపల్లి రెవెన్యూ పరిధిలో ఈ నెల 30న నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి,రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

**మూడు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సార్లు రైతు భరోసా పేరుతో సభలు నిర్వహించి రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రతి రైతుకు సంపూర్ణంగా రైతు భరోసా అందిందని చెప్పే ధైర్యం సీఎం గానీ, మంత్రులకు గానీ లేదన్నారు. ఒక గ్రామంలో అయినా ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో రైతు భరోసా అందిందని ఎవరైనా నిరూపిస్తే వారిని అభినందిస్తామని సవాల్ విసిరారు.

**వరంగల్ రైతు డిక్లరేషన్ అమలెక్కడ?**

రాహుల్ గాంధీ సమక్షంలో ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్‌లోని హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా,కౌలు రైతులకు సాయం,రూ.2 లక్షల రుణమాఫీ వంటి హామీలు ఇప్పటికీ నెరవేరలేదన్నారు.

**50 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు**

పంట కొనుగోలు చేసిన తర్వాత 50 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని ఆరోపించారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు చేశామని ప్రభుత్వం చెప్పడం అవాస్తవమని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి గింజను కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**రైతులు ఎందుకు ఆశీర్వదించాలి?**

రైతు భరోసా,రైతు బీమా,పంట కొనుగోలు బకాయిలు,కౌలు రైతుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించని ప్రభుత్వాన్ని రైతులు ఎందుకు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. రైతు ఆశీర్వాద సభ పేరుతో సభ పెట్టడం కంటే రైతులకు క్షమాపణ సభ నిర్వహించడం సమంజసమని వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ పాలనలో రైతులకు భరోసా**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి సీజన్ ప్రారంభానికి ముందే రైతు బంధు అందేదని, రైతు బీమా 15 రోజుల్లో బాధిత కుటుంబాల ఖాతాల్లో జమ అయ్యేదని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

**ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు**

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై రాజద్రోహం కేసు నమోదు చేయడం,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కల్పించిన భద్రతను తగ్గించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ భద్రత పునరుద్ధరించాలి**

నక్సలైట్ ప్రాంతాల్లో సేవలందించిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు గతంలో ఉన్న భద్రతను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులు, నాయకుల హక్కులను హరించే చర్యలు సరికావని హెచ్చరించారు.

**రైతు బకాయిలన్నీ వెంటనే చెల్లించాలి**

ఈ నెల 30న జరిగే సభకు ముందే రైతుల పంట కొనుగోలు బకాయిలు, రైతు భరోసా, రైతు బీమా పెండింగ్ మొత్తాలను విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే రైతు ఆశీర్వాద సభ నిర్వహించే నైతిక హక్కు ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ మంకెన రమేష్ పార్టీ మండల కార్యదర్శి బొద్దు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ గడ్డం శ్రీను అప్పారావు షబ్బీర్ లాయర్ బాబు జావేద్ కోలేటి రాధా టీ కొండలరావు ఎక్స్ సర్పంచ్ సామినేని అప్పారావు ఎక్స్ సర్పంచ్ ఆలస్యం నాగయ్య తిరుమలాపురం **బిఆర్ఎస్ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు,షేక్ మీరా సాహెబ్** కోపూరి నవీన్, దర్శ బాలకృష్ణ నాదెండ్ల వెంకటేష్ నరేష్ సురేష్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు గారి జయంతి సందర్భంగా ఆదివారం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొని పీవీ నరసింహారావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సరికొత్త ఆర్థిక విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోసి, ప్రపంచీకరణ నేపథ్యంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశ అభివృద్ధికి సరికొత్త దిశానిర్దేశం చేసిన దార్శనికుడని పేర్కొన్నారు. బహుభాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, సాహితీవేత్త, నిరాడంబర ప్రజానాయకుడు, తెలంగాణ ముద్దుబిడ్డగా భారత చరిత్రలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నామని, పీవీ నరసింహారావు ఆశయాలు, ఆదర్శాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకట నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు యన్నం పిచ్చిరెడ్డి, గూడేటి బాబురావు, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ శీలం వెంకట రామిరెడ్డి, దేవరకొండ సుధాకర్, మండల నాయకులు దేవరకొండ వెంకట రత్నం, దేవరకొండ అనీల్ కుమార్, గూడేటి మోహన్ రావు, వేమిరెడ్డి సంజీవ రెడ్డి, వేమిరెడ్డి వెంకట రెడ్డి అలవాత్ దేవా తదితరులు నాయకులు పాల్గొన్నారు..

### ఆరోగ్యవంతమైన బాల్యం కోసం
## రెండు చుక్కలు: ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి)** ఆరోగ్యవంతమైన బాల్యం కోసం రెండు చుక్కలు వారికి జీవితాంతం రక్షణ కవచంలా ఉంటుందని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, గంగారం పీహెచ్సీ, బస్టాండ్ ఆవరణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. చిన్నారులకు రెండు చుక్కలు పల్స్ పోలియో వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ, రెండు చుక్కల ద్వారా చిన్నారుల జీవితాంతం పోలియో రాకుండా,ఒక రక్షణ కవచం లాగా పనిచేస్తుందని, అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో వేపించాలని అన్నారు. పిల్లలు అందుబాటులో లేకపోయినా ఇంటికి వచ్చి సిబ్బంది పల్స్ పోలియో చుక్కలు వేస్తారని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైద్యులు, సిబ్బంది, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కృష్ణయ్య ,వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, ఏ ఎన్ ఎం లు, ఆశలు ఉన్నారు.



### మంత్రిని
## మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



**ఇల్లందు, జూన్ 28 (ప్రజా జ్యోతి)** ఈ నెల 30న మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాధపురంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కార్యక్రమానికి సంబంధించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యే తో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజలను పెద్ద ఎత్తున తరలించి జయప్రదం చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ యంపిపి మండల రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్ మెరుగు కార్తీక్ యాదవ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకుడు కోరం సురేందర్, నాయకులు గణేష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి ఘన సన్మానం



**ఇల్లందు, జూన్ 28 (ప్రజా జ్యోతి)** ఇటీవల జరిగిన ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన కొర్లపాటి శివ కిరణ్ ను ఆదివారం సుభాష్ నగర్ లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన టీయూడబ్ల్యూజే - ఐజేయు ఇల్లందు డివిజన్ మహాసభలో జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం శాలువతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండి మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా కొర్లపాటి శివకిరణ్ గెలవడం సంతోషకరమన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా సమస్యలు పరిష్కారం కాని పక్షంలో దానిని పత్రిక రూపంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జి రమేష్, నాగచందు, కె వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటేశ్వర్లు, సుమంత్, పాషా, నూతన డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదాసు నర్సి, శ్రావణ్ రెడ్డి, కోశాధికారి బొంగాని నరేష్, ధారావత్ వీరన్న, మహేందర్ రెడ్డి, ప్రశాంత్, కొత్త వెంకటేశ్వర్లు, సలీం, ఈనాడు రాజు, దేవి రెడ్డి, చారి, విజ్ఞాన్, పగడాల చందు, తోటకూరి జయంత్, సద్గుణ చారి, తిరుపతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ ఓటర్లకు ఎన్యుమరేషన్ అవగాహన సదస్సు



**అశ్వాపురం, జూన్ 28,ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని గౌతమీనగర్(హెవీ వాటర్ ప్లాంట్ రెసిడెన్స్ కాలనీ) లోని 5 బూత్ లలో ఓటర్ ఎన్యూమరేషన్ ఫామ్ ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియ అంటే కేవలం ఓటర్ల జాబితా ప్రక్రియ అని, అర్హులైన ఓటర్లు తప్పులను సరిదిద్దడానికి దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఐదు బూత్ లలో భారీ స్థాయిలో ఓట్లు తొలగించే అవకాశం ఎక్కువగా ఉన్నందున బి ల్ ఓ లు గానీ బి ల్ ఏ లు గానీ అప్రమత్తతగా ఉండాలని కోరుకుంటూ.. బి ఎల్ వో లు, సూపర్వైజర్లు అందించే ఎన్యూమరేషన్ పారాలను కుటుంబ సభ్యుల్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరు పారాలో వివరాలను నమోదు చేసి బిఎల్ఓ లకు అందించి సమయంలో రసీదును తీసుకోవాలన్నారు. ఎలా నింపాలనే దానిపై ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మోర్శనేని చంద్రకళ అధికారులు అశ్వాపురం జి పి సెక్రటరీ యాకుబ్, జి పి ఓ లక్ష్మణ్, ఇతర బి ల్ ఓ లు పాల్గొన్నారు.



## మెటాకు గూగుల్ షాక్..

### జెమినీ ఏఐ మోడళ్ల వాడకంపై పరిమితులు

టెక్ దిగ్గజం గూగుల్, సోషల్ మీడియా సంస్థ మెటాకు ఊహించని షాక్ ఇచ్చింది. తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడల్ అయిన 'జెమినీ' వాడకంపై మెటాకు పరిమితులు విధించింది. ఏఐ ప్రాజెక్టుల కోసం మెటా అడిగినంత భారీ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని అందించడంలో గూగుల్ విఫలం కావడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామం టెక్నాలజీ పరిశ్రమలో ఏఐ వనరుల కోసం పెరుగుతున్న తీవ్రమైన ఒత్తిడిని మరోసారి బహిర్గతం చేసింది. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం ఈ ఏడాది మార్చి నుంచే ఈ పరిమితులు అమల్లోకి వచ్చాయి. గూగుల్ ఏఐ సేవలను అత్యధికంగా వినియోగించుకుంటున్న అతిపెద్ద కస్టమర్లలో మెటా ఒకటి. అయితే, జెమినీ ఏఐ మోడళ్ల కోసం మెటా నుంచి అసాధారణ స్థాయిలో డిమాండ్ రావడంతో, గూగుల్ తన వద్ద ఉన్న వనరులతో ఆ డిమాండ్‌ను అందుకోలేకపోయింది. ఈ సామర్థ్య కొరత కారణంగా మెటా అంతర్గతంగా చేపడుతున్న పలు కీలక ఏఐ ప్రాజెక్టులు ఆలస్యం కావడమే కాకుండా, కొన్నింటికి అంతరాయం కూడా ఏర్పడినట్టు సమాచారం. దీంతో అప్రమత్తమైన మెటా, తమ ఉద్యోగులు ఏఐ వనరులను, ముఖ్యంగా ఏఐ వాడకాన్ని కొలిచే యూనిట్లయిన 'ఏఐ టోకెన్ల' వినియోగాన్ని తగ్గించుకోవాలని, వాటిని మరింత సమర్థవంతంగా ఉపయోగించాలని సూచనలు జారీ చేసింది. ఈ సమస్య కేవలం మెటాకు మాత్రమే పరిమితం కాలేదు. గూగుల్ క్లౌడ్ సేవలను వినియోగించుకుంటున్న మరికొన్ని కంపెనీలు సైతం ఇలాంటి పరిమితులనే ఎదుర్కొంటున్నప్పటికీ, మెటాపై పడిన ప్రభావం చాలా తీవ్రంగా ఉందని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం టెక్ కంపెనీలన్నీ ఏఐ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారీగా దృష్టి సారించాయి. డేటా సెంటర్లు, అత్యాధునిక చిప్‌ల కోసం బిలియన్ల డాలర్లు పెట్టుబడులుగా పెడుతున్నప్పటికీ, ఏఐ కంప్యూటింగ్ శక్తికి ఉన్న డిమాండ్‌ను అందుకోవడంలో సరఫరా వెనుకబడిపోతోంది. ఈ సవాళ్లను గూగుల్ సైతం అధికారికంగా అంగీకరించింది. కంపెనీ తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ, కంప్యూటింగ్ సామర్థ్య పరిమితుల కారణంగా తమ క్లౌడ్ విభాగం వృద్ధి మరింత బలంగా నమోదు కాలేదని తెలిపారు. ఇదే కారణంతో తమ క్లౌడ్ విభాగం బ్యాక్‌లాగ్ (చేపట్టాల్సిన పనుల జాబితా) గణనీయంగా పెరిగిందని ఆయన వివరించారు. మొత్తం మీద జనరేటివ్ ఏఐ రంగంలో కంపెనీలు వేగంగా దూసుకెళ్తున్నప్పటికీ, అందుకు అవసరమైన మౌలిక వసతుల కొరత పరిశ్రమకు అతిపెద్ద అవరోధంగా మారుతోందని ఈ సంఘటన స్పష్టం చేస్తోంది.

## నాకు చావంటే భయం లేదు

### ఈ ఏడాదే బంగ్లాదేశ్‌కు వెళ్తాను
### అధికారానికి రాజకీయాలు చేయను
### మాజీ ప్రధాని షేక్ హసీనా వెల్లడి

తీవ్ర రాజకీయ సంక్షోభం ఏర్పడి తన స్వదేశాన్ని వీడి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదే తాను బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లిపోతానని ప్రకటించారు. తమ పార్టీ అవామీ లీగ్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక శక్తి అని పేర్కొన్నారు. మైనారిటీలపై జరిగిన ఎలాంటి దాడి అయినా బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంపై దాడితో సమానమని స్పష్టం చేశారు. ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షేక్ హసీనా ఈ మేరకు వ్యాఖ్యానించారు. తాను బంగ్లాకు తిరిగి వెళ్లడమనేది వ్యక్తిగత ఆశయానికి సంబంధించిన విషయం కాదన్నారు షేక్ హసీనా. అధికారం కోసం తాను రాజకీయాలు చేయలేదని చెప్పారు. బంగ్లాదేశ్ ప్రజల సంక్షేమం కోసమే రాజకీయాలు చేస్తానని స్పష్టం చేశారు. చట్ట, రాజ్యాంగ విరుద్ధమైన, రాజకీయ ప్రేరేపిత ప్రక్రియలో భాగంగా తనపై న్యాయవ్యవస్థను రాజకీయ ప్రతీకార సాధనంగా వాడుకున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలు గతంలోనూ జరిగాయని అప్పుడు అవి విఫలమయ్యాయని అన్నారు. ఇప్పుడు కూడా విఫలమవుతాయని వెల్లడించారు.నేను చావుకు భయపడను. 1975లో నేను నా తల్లిదండ్రులు, సోదరులు సహా నా యావత్ కుటుంబాన్ని కోల్పోయాను. ప్రజల ఓట్లతో ఐదుసార్లు బంగ్లా ప్రధాని అయ్యాను. దేశాభివృద్ధికి కృషి చేశాను. నా జీవితం దాదాపుగా బంగ్లా ప్రజలు, అవామీ లీగ్, ప్రజాస్వామ్య పోరాటం, దేశాభివృద్ధికి అంకితమైంది. అందుకే నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ప్రతి అడ్డంకిని, ప్రతి కుట్రను అధిగమించి ఈ ఏడాదే బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్తాను. అవామీ లీగ్ అనేది కేవలం కాగితాలకే పరిమితమైన సంస్థ కాదు. తన 77 ఏళ్ల ప్రస్థానంలో అనేక సార్లు దాడులకు గురైంది. రక్తపాతాన్ని ఎదుర్కొంది. నిషేధానికి కూడా గురైంది. కానీ ప్రతిసారీ ప్రజల శక్తితో అది తిరిగి పుంజుకుంది. మేం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి అవిశ్రాంతంగా కృషి చేశాం. బంగ్లాదేశ్ వ్యతిరేక శక్తులు ప్రజల్లోని ఒక వర్గాన్ని తప్పుదోవ పట్టించి కుట్రపూరితమైన, పకడ్బందీగా రూపొందించిన ఉద్యమం ద్వారా అవామీ లీగ్‌ను అధికారానికి దూరం చేశాయి. వారు ఎన్ని చేసినా ప్రజల హృదయాల నుంచి అవామీ లీగ్‌ను చెరిపివేయలేకపోయారని అన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన లేదని షేక్ హసీనా ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని, మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. అవామీ లీగ్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వేధింపులను ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అవామీ లీగ్ రాజకీయాలు ప్రతీకారం కోసం కావని హక్కులు, భద్రత, గౌరవం, అభివృద్ధికి సంబంధించినన్నారు. అవామీ లీగ్ రాజకీయ పునరుజ్జీవనం ఏ ప్రభుత్వం దయపైనో ఆధారపడి లేదన్నారు. అది ప్రజలపై ఆధారపడి ఉందని చెప్పారు. అవామీ లీగ్ సంస్థాగత బలానికి ప్రస్తుత బంగ్లా సర్కార్ భయపడుతోందని అన్నారు. అందుకే అవామీ లీగ్ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం సైన్యం, బీజీబీ (బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్), పోలీసులను రంగంలోకి దించిందని గుర్తు చేశారు. ఇది ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమని ఆరోపించారు. బలప్రయోగంతో అవామీ లీగ్‌ను అణచివేయలేరని పేర్కొన్నారు.బంగ్లాదేశ్‌లో సరైన ప్రజాస్వామ్య వాతావరణం, స్థిరత్వం నెలకొనాలంటే అవామీ లీగ్‌పై ఉన్న అక్రమ నిషేధాన్ని ఎత్తివేయాలి. తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలి. రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి. శాంతియుత రాజకీయ కార్యకలాపాలను అనుమతించాలి. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న సర్కార్ ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటూనే ఉంది. ప్రజల్లో పేరుకుపోతున్న ఆగ్రహం, బాధ, ప్రజాస్వామ్య ఆకాంక్షలు అవామీ లీగ్‌కు ఒక కొత్త మార్గాన్ని సృష్టిస్తాయి. సైనిక పాలన, వివక్ష, అణచివేత, మతతత్వ రాజకీయాలు, ప్రజాస్వామ్య నిరాకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం ద్వారా బంగ్లాదేశ్ ఆవిర్భవించింది. 2024 ఆగస్టు 5 తర్వాత బంగ్లా విమోచన యుద్ధ స్ఫూర్తిపై దాడి జరిగింది. స్వాతంత్ర్య సమరయోధులను చెప్పుల దండలతో అవమానించారు. దేశవ్యాప్తంగా విమోచన యుద్ధవీరుల స్మారక చిహ్నాలను ధ్వంసం చేశారు. జై బంగ్లా నినాదాన్ని ఒక నేరంగా పరిగణించారు. జాతిపిత నివాసంపై పదేపదే దాడులు జరిగాయి. మైనారిటీ వర్గాలపై దాడులు జరిగాయి. దేవాలయాలను ధ్వంసం చేశారు. సూఫీ మందిరాలు, సాంస్కృతిక సంస్థలను లక్ష్యంగా చేసుకున్నారు. తీవ్రవాదం వ్యాప్తి చెందడానికి ఆస్కారం కల్పించారు" అని షేక్ హసీనా పేర్కొన్నారు.

## తెలంగాణను ముంచెత్తుతున్న వర్షాలు

తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. రుతుపవనాలు చురుగ్గా సాగుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని చెప్పింది.

ఉపరితల ఆవర్తనం, ద్రోణుల ప్రభావంతో సోమ, మంగళవారాల్లో ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం సహా పలు జిల్లాలకు కుండపోత వర్ష సూచన ఉందన్నారు. గంటకు 30-40 కిమీ వేగంతో వీచే ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ అయింది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

# స్పీకర్ ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారు

### – సభాపతి, సీఎం పై కేటీఆర్ ఘాటు విమర్శలు – కాంగ్రెస్‌పై 'ఖేల్ ఖతం' వ్యాఖ్యలు








వికారాబాద్ ప్రతినిధి, జూన్ 28 (ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం వికారాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన, స్పీకర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై స్పీకర్ కళ్లుమూసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు కనిపించట్లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినా ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తూ స్పందించకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. ఆర్బీఐ, సీఏజీ నివేదికల ప్రకారం గత ప్రభుత్వం చేసిన అప్పు రూ.2.80 లక్షల కోట్లేనని, అయితే స్పీకర్ ఎనిమిది లక్షల కోట్లుగా చెప్పడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. "కాంగ్రెస్ కా ఖేల్ ఖతం, దుకాన్ బంద్ అయింది" అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. యూరియా సరఫరా చేయలేని ప్రభుత్వం ఎందుకు అవసరమని ప్రశ్నించారు. దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్ కోసం లక్షలాది చెట్లు నరుకుతున్నారని, ఇది పర్యావరణానికి హానికరమని అన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని అనుమతి ఇవ్వలేదని గుర్తుచేశారు. మూసీ నది సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చుతున్నారని ఆరోపిస్తూ, అడవులను నాశనం చేస్తే వర్షాలు ఎలా కురుస్తాయని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను గతంలో కాంగ్రెస్ నాయకులే అడ్డుకున్నారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎందుకు ప్రారంభించలేదని నిలదీశారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు రైతుల భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, 13 డిక్లరేషన్లు ఎక్కడున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని, వికారాబాద్‌కు మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2028లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు అధికారులు రాజకీయ నాయకులు చెప్పిన మాటలతో తప్పుడు కేసులు కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, రామచంద్ర రావు , ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ పట్టణ పార్టీ అధ్యక్షులు గోపాల్ ప్రభాకర్ రెడ్డిలతో పాటు వివిధ నాయకులు ఆయా గ్రామాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

# సైన్డ్ భూమి ఆక్రమించి వెంచర్కు రోడ్డు నిర్మాణం.

- పంచాయతీ అనుమతులు లేకుండానే భారీ ఎత్తున ఆర్చ్ నిర్మాణం.
- వెంచర్ చుట్టూ పెద్దపెద్ద ప్రహరీ గోడలు.
- పెద్దవాగును మూసి వెంచర్ కి వెళ్లేందుకు రహదారి ఏర్పాటు.
- వెంచర్ రోడ్డు ఏర్పాటు కొరకు ప్రభుత్వ భూముల నుండి ఎర్రమట్టి దోపిడి.
- నోటీసులకే పరిమితమవుతున్న అధికారులు.
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఆగని పనులు అధికారుల నిర్లక్ష్యం.
- ఇరిగేషన్,పంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.





ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: కొండాపూర్ మండల పరిధిలో శరవేగంగా విస్తరిస్తున్న లేఅవుట్లు, వెంచర్లలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అసైన్డ్ భూములు, నీటిపారుదల కాలువలు, కుంటలు, నక్షా బాటలు ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత శాఖలు సమర్థవంతంగా స్పందించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు, వార్తా కథనాలు వచ్చినప్పుడల్లా అధికారులు నోటీసులు జారీ చేయడం తప్ప క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కోనాపూర్లో అసైన్డ్ భూమిపై రహదారి కోనాపూర్ గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 180 అసైన్డ్ భూమి నుంచి సుమారు 40 అడుగుల వెడల్పుతో 120 మీటర్ల మేర రహదారి నిర్మించి వెంచరు అనుసంధానం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పనులకు గ్రామపంచాయతీ, రెవెన్యూ తహసీల్దార్ అనుమతులు ఉన్నాయని వెంచర్ నిర్వాహకులు చెబుతున్నప్పటికీ, అసైన్డ్ భూమిపై ఈ విధమైన రహదారి నిర్మాణానికి ఏ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కుంట పూడ్చివేతపై అనుమానాలు సీసీ రోడ్డు ప్రారంభ భాగంలో ఉన్న నీటిపారుదల కుంటను సగానికి పైగా పూడ్చివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నీటిపారుదల శాఖ అనుమతి ఉందని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిగిందా లేదా అనే అంశంపై స్పష్టత లేదు. నక్షా బాటల ఆక్రమణ.. రైతులకు ఇబ్బందులు మహ్మదాపూర్ శివారులోని వెంచర్ మధ్యలో ఉన్న నక్షా బాటను ఆక్రమించి, చివర భాగంలో ప్రత్యామ్నాయ దారి ఇస్తామని రైతులకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న నీటిపారుదల కుంటను సగానికి పైగా పూడ్చివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నీటిపారుదల శాఖ అనుమతి ఉందని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిగిందా లేదా అనే అంశంపై స్పష్టత లేదు.

**నక్షా బాటల ఆక్రమణ.**

రైతులకు ఇబ్బందులు మహ్మదాపూర్ శివారులోని వెంచర్ మధ్యలో ఉన్న నక్షా బాటను ఆక్రమించి, చివర భాగంలో ప్రత్యామ్నాయ దారి ఇస్తామని రైతులకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వ్యవసాయ దారులను మార్చే అధికారం ఎవరికుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సర్వే 40 దారి

**రిసార్టులు, వెంచర్లకు అసైన్డ్ భూముల నుంచే రోడ్లు:**

మునిదేవునిపల్లి సర్వే నంబర్ 92 ప్రాంతంలో ప్రైవేట్ రిసార్టుకు అసైన్డ్ భూముల మీదుగా రహదారి ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాలువలు, కుంటలు మూసివేసి నిర్మాణాలు జరిగినా సంబంధిత శాఖలు స్పందించలేదని స్థానికులు చెబుతున్నారు.

**పలు గ్రామాల్లో శరవేగంగా వెంచర్లు:**

తెర్పోల్, మాచేపల్లి, హరిదాస్ పూర్, మన్ సన్ పల్లి మల్లేపల్లి, మల్కాపూర్, తొగర్పల్లి, కొండాపూర్, అనంతసాగర్, కోనాపూర్ తదితర గ్రామ శివారుల్లో పెద్ద ఎత్తున వెంచర్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కొండలు, గుట్టలు, వాగులు, కాలువలు, కుంటల పరిసరాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

# త్వరలో కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ..

మొదటిపేజీ తరువాయి..

మహారాష్ట్రలోని ఏకనాథ్ షిందే నేతృత్వంలోని శివసేన పార్టీ నుంచి ఒక సీనియర్ నేతకు మంత్రి పదవి ఖాయమైనట్లు ప్రచారం జరుగుతోంది. ఆమ్ ఆద్మీ పార్టీ కి గుడ్ బై చెప్పి బీజేపీలోకి వచ్చిన ఏడుగురు రాజ్యసభ సభ్యుల్లో ఒకరికి అవకాశం దక్కవచ్చు. ఇందులో ప్రధానంగా రాఘవ్ చద్దా రేసులో ఉన్నారు. మరోవైపు, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ గవర్నర్ల పదవీ కాలం ముగియనుండటంతో, ప్రస్తుత కేంద్ర మంత్రుల్లో కొందరిని గవర్నర్లుగా నియమించే అవకాశం ఉంది. ఆ పదవులను యువ నేతలకు అప్పగించాలని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడు సారథి నితిన్ నబీన్ టీమ్‌లో యువ నేతలకు కీలక పదవులను అప్పగించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇటీవల కొందరు కేంద్ర మంత్రులతో నితిన్ నబీన్ చర్చించారు. కొందరికి కేంద్ర మంత్రి పదవులు ఇవ్వడంతో పాటు పార్టీలోనూ పదవుల మార్పులు చేర్పులు ఏకకాలంలో జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. బెంగాల్ మ్యాజిక్ ఇతర రాష్ట్రాల్లోనూ రిపీట్ చేయాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోనూ ఇదే సీన్ రిపీట్ అవుతుందని హైదరాబాద్ లోని కార్యక్రమంలో నితిన్ నబీన్ అన్నారు.కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో కొందరు కేంద్ర మంత్రులకు పదవీ గండం తప్పేలా లేదు. ముఖ్యంగా నీట్ ఎగ్జామ్ పేపర్ లీకేజీ వివాదం, సీబీఎస్ఈ డిజిటల్ మూల్యాంకన తప్పులతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవిపై ఉత్కంఠ నెలకొంది. రాజ్యసభ పదవీకాలం ముగిసిపోతున్న హర్‌దీప్‌సింగ్ పురీ, బి.ఎల్ వర్మలకు మరో ఛాన్స్ ఇస్తారా లేదా అనేది త్వరలో తేలనుంది. ఒకరికి ఒకే పదవి రూల్ పాటిస్తారు కనుక యూపీ, ఢిల్లీ పార్టీ బాధ్యతలు చేపట్టిన పంకజ్ చౌధరి, హర్ష్ మల్హోత్రాలు కేబినెట్ నుంచి బయటకు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. రాజ్యసభ పదవీ కాలం ముగియడంతో రవ్‌నీత్‌సింగ్ బిట్టూ, జార్జి కురియన్ ఇటీవల రాజీనామా చేశారు. పంజాబ్ ఎన్నికల కోసం బిట్టూకు మరో ఛాన్స్ లభిస్తుందని సమాచారం.

## ఫ్రాన్స్‌లో భానుడి భగభగలు..

### వడగాల్పుల ధాటికి 1,000 మంది మృతి

ఈ మరణాలలో అత్యధికంగా 85 శాతం మంది వృద్ధులే కావడం గమనార్హం. "జూన్ 24 నుండి ఇప్పటివరకు, గత నెలలతో పోలిస్తే దాదాపు 1,000 అదనపు మరణాలు (ప్రాథమిక గణాంకాల ప్రకారం) నమోదయ్యాయి" అని పబ్లిక్ హెల్త్ ఫ్రాన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. తీవ్రమైన ఎండల కారణంగా 'రెడ్ అలర్ట్' ప్రకటించిన ప్రాంతాలు ఈ హీట్‌వేవ్‌కు తీవ్రంగా ప్రభావితమయ్యాయని,



మరణించిన వారిలో 85 శాతం మంది 65 ఏళ్లు పైబడిన వారేనని అంతర్జాతీయ వార్తా సంస్థ పేర్కొంది. ప్యారిస్, దాని పరిసర ప్రాంతాలతో కూడిన 'ఇల్-డి-ఫ్రాన్స్' రీజియన్‌లోనే అత్యధిక మరణాలు సంభవించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రుల కంటే ఇళ్లలోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. "పెద్ద నగరాల్లో ఒంటరిగా జీవిస్తున్న లేదా తీవ్రమైన ఒంటరితనంతో బాధపడుతున్న ప్రజల పట్ల సామాజిక బాధ్యత, సంఘీభావ చర్యలు అవసరమని ఈ ఘోరకలి గుర్తు చేస్తోంది" అని పబ్లిక్ హెల్త్ ఫ్రాన్స్ పేర్కొంది. అంతేకాకుండా, ప్రస్తుతం అందిన మరణాల సంఖ్య కేవలం ప్రాథమికమైనదేనని, అసలు మరణాల సంఖ్య దీనికంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వడగాల్పుల తీవ్రతకు ఫ్రాన్స్ దేశం విలవిలలాడిపోయింది. ఎండల బారి నుండి తప్పించుకోవడానికి ప్రజలు షాపింగ్ మాల్స్‌లోని ఎయిర్ కండిషనర్లు, కూలింగ్ యూనిట్ల చుట్టూ గుంపులుగా చేరుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఒక్క వారంలోనే ప్యారిస్ నగరంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటిన రోజుల సంఖ్య, 1872 నుండి 2019 వరకు (దాదాపు 150 ఏళ్లలో) నమోదైన మొత్తం రోజుల కంటే ఎక్కువ. ఇది ప్రస్తుత హీట్‌వేవ్ తీవ్రతకు అద్దం పడుతోంది. అయితే, గత కొన్ని రోజులుగా 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలతో అల్లాడిపోయిన ఫ్రాన్స్ ప్రజలకు ఆదివారం కొద్దిగా ఉపశమనం లభించింది. దేశవ్యాప్తంగా ఎండల తీవ్రత స్వల్పంగా తగ్గుముఖం పట్టిందని వాతావరణ శాఖ తెలిపింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967